## రిపోర్టర్లు కావలెను
పత్రికా రంగంలోకి అడుగుపెట్టి 12 వసంతాల పూర్తి చేసుకుని ప్రింటింగ్ కాబోతున్న మన శ్రీ చక్ర పేపర్ నందు
కడప, చిత్తూరు, అనంతపురం, కర్నూలు
జిల్లా నందు జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు డివిజనల్ రిపోర్టర్లు మండల రిపోర్టర్లు కావలెను.
స్టేట్ బ్యూరో : 9963361675

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

## రిపోర్టర్లు కావలెను
రాష్ట్రవ్యాప్తంగా ప్రింటింగ్ రంగంలోకి అడుగుపెట్టిన మన శ్రీ చక్ర పేపర్ ఇప్పుడు మన
గుంటూరు విజయవాడ మరియు వెస్ట్ గోదావరి జిల్లాల నందు
బ్యూరో ఇన్ చార్జీలు స్టాఫ్ రిపోర్టర్లు మరియు మండల రిపోర్టర్ కావలెను
స్టేట్ బ్యూరో : 9963361675

సంపుటి 7 | సంచిక 270 | కర్నూలు | మంగళవారం, 13 ఫిబ్రవరి 2024 | పేజీలు 9 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad

# భారత మాజీ నౌకాధికారులకు విముక్తి

## భారత్‌కు అప్పగించిన ఖతార్

## దౌత్యపరంగా విజయం సాధించిన మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12(శ్రీచక్ర):**

ఖతార్‌లో గూఢచర్యం ఆరోపణలపై అరెస్టయిన ఎనిమిది మంది భారత నావికాదళ మాజీ అధికారులను అక్కడి ప్రభుత్వం విడుదల చేసింది. 18 నెలలుగా వీరు అక్కడి జైల్లో ఉన్నారు. వీరికి విధించిన మరణ దండనను ఇప్పటికే న్యాయస్థానం జైలు శిక్షగా మార్చిన విషయం తెలిసిందే. తాజాగా దాని నుంచి కూడా విముక్తి కల్పించిన ఖతార్ భారత్‌కు అప్పగించారు. ఏడుగురు ఇప్పటికే దిల్లీ చేరుకున్నారు. ఖతార్ నిర్ణయాన్ని భారత ప్రభుత్వం స్వాగతించింది. దహ్రా గ్లోబల్ కంపెనీలో పనిచేస్తూ ఖతార్‌లో అరెస్టయిన ఎనిమిది మంది భారతీయ పౌరులను విడుదల చేయడాన్ని భారత ప్రభుత్వం స్వాగతించింది. ఏడుగురు ఇప్పటికే స్వదేశానికి తిరిగి వచ్చారు. వీరి విడుదలకు వీలుగా 'ఎమిర్ ఆఫ్ ది స్టేట్ ఆఫ్ ఖతార్' తీసుకున్న నిర్ణయాన్ని మేము అభినందిస్తున్నాం అని విదేశాంగ శాఖ సోమవారం ప్రకటన విడుదల చేసింది. గూఢచర్యం ఆరోపణల కింద ఎనిమిది మంది భారత నౌకాదళ మాజీ సిబ్బందిని 2022లో ఖతార్ అధికారులు అదుపులోకి తీసుకొన్నారు. వారిలో కెప్టెన్లు సౌరభ్ వశిష్ఠ్, నవతేజ్ గిల్, కమాండర్లు బీరేంద్ర కుమార్ వర్మ, పూర్ణేదు తివారీ, సుగుణాకర్ పాకాల, సంజీవ్ గుప్తా, అమిత్ నాగ్‌పాల్, సెయిలర్ రాగేశ్ ఉన్నారు. వీరిలో సుగుణాకర్ విశాఖ వాసి. అక్కడి ప్రాథమిక కోర్టు రెండు మూడుసార్లు మాత్రమే విచారణ జరిపి మరణ శిక్షను ఖరారు చేసింది. దీన్ని రద్దు చేయించేందుకు భారత ప్రభుత్వం దౌత్యపరంగా తీవ్ర ప్రయత్నాలు చేసింది. దీంతో అప్పీలు చేసుకోవడానికి అక్కడి కోర్టు అనుమతించింది. ఎట్టకేలకు పూర్తి విచారణ జరిపిన న్యాయస్థానం మరణ దండనను జైలు శిక్షగా మారుస్తూ 2023 డిసెంబర్ 28న తీర్పునిచ్చింది. దీన్ని కూడా అప్పీలు చేసుకునేందుకు 60 రోజుల గడువిచ్చింది. దీంతో అందుబాటు లో ఉన్న అన్ని న్యాయమార్గాలను వినియోగించుకున్న మన విదేశాంగ శాఖ వారి విడుదలకు విశేష కృషి చేసింది. అవన్నీ ఫలించి ఈరోజు వారు స్వదేశానికి చేరుకోవటంతో భారత్‌కు దౌత్యపరంగా గొప్ప విజయం లభించినట్లయింది.



## తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం

- హుక్కా కేంద్రాలను నిషేధిస్తూ చట్టం
- పొగాకు ఉత్పత్తుల ప్రచారాంపైనా రాష్ట్రం నిషేధం
- ఏకగ్రీవంగా ఆమోదించిన శాసనసభ




2

## ప్రస్తుతానికి ఏపీ రాజధాని అమరావతే

- ఆ తర్వాతే మూడు రాజధానులు..!
- జనసేన ఎవరితో పొత్తులో ఉంది..?
- బీజేపీతో నా? టీడీపీతో నా..?
- మంత్రి అంబటి రాంబాబు నిలదీత

**అమరావతి, ఫిబ్రవరి 12(శ్రీచక్ర):**



ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల సమయంలో పొత్తుల వ్యవహారం హాట్‌టాపిక్‌గా మారిపోయింది.. టీడీపీ–జనసేన–బీజేపీ పొత్తులపై ఢిల్లీస్థాయిలో చర్చలు సాగుతోన్న తరుణంలో.. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. విమర్శలు గుప్పిస్తోంది.. అసలు జనసేన ఎవరితో పొత్తులో ఉంది..? బీజేపీతో నా? టీడీపీతో నా..? అని ప్రశ్నించారు మంత్రి అంబటి రాంబాబు.. పల్నాడు జిల్లా పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌వి అనైతికమైన పొత్తులు అని దుయ్యబట్టారు.. మా ప్రత్యర్థులు గందరగోళ పరిస్థితుల్లో ఉన్నారు అంటూ ఎద్దేవా చేసిన ఆయన.. అసలు జనసేన ఎవరితో పొత్తు లో ఉంది బీజేపీ తో నా, టీడీపీ తోనా? అని నిలదీశారు.. వైసీపీ అధినేత, సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. నరసరావుపేట ఎంపీ స్థానాన్ని బీసీకి కేటాయించారని.. సిట్టింగ్ ఎంపీగా ఉన్న లావు శ్రీ కృష్ణ దేవరాయలు పార్టీ విడిచి వెళ్లిపోయారని మండిపడ్డారు.. బీసీలకు సీటు ఇస్తే తట్టుకోలేక ఇంకో పార్టీలోకి వెళ్తున్న లావు ఒక బీసీ ద్రోహిగా ఫైర్ అయ్యారు.. వచ్చే ఎన్నికల కోసం పార్టీ అసంతృప్తులు సరి చేసుకొని ముందుకు వెళ్తామని తెలిపారు. ఇక, ఏపీ రాజధానిపై కీలక వ్యాఖ్యలుచేశారు మంత్రి రాంబాబు.. ప్రస్తుతానికి ఏపీకి రాజధాని అమరావతే అని స్పష్టం చేసిన ఆయన.. కోర్టు స్టే తొలగిన వెంటనే ఏపీలో మూడు రాజధానులను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు ఏపీ ఇరిగేషన్ శాఖ మంత్రి అంబటి రాంబాబు.

## తెలంగాణలో పలుచోట్ల వర్షాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 12(శ్రీచక్ర):**

తెలంగాణ రాష్ట్రంలో ఓమోస్తారు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ నిపుణులు తెలిపారు. ఆదివారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షం పడిందని చెప్పారు. అదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో వర్షం పడిందని తెలిపారు. అందుకే ఉష్ణోగ్రతలు తగ్గుమొఖం పట్టాయని చెప్పారు. ఫిబ్రవరి 16 నుంచి రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు మళ్లీ పెరుగుతాయని అంచనా వేశారు. మరో వైపు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఉష్ణోగ్రతలు 33 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా ఉన్నాయి. తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ డేటా ప్రకారం చాలా ప్రాంతాలు 33 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా ఉన్నాయి.

## చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ వాయిదా

**ఈనెల 26కు వాయిదా వేసిన ధర్మాసనం**

**అమరావతి, ఫిబ్రవరి 12(శ్రీచక్ర):**

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెదేపా అధినేత చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలంటూ ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ మరోసారి వాయిదా పడింది. జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్ ధర్మాసనం ఈనెల 26కు వాయిదా వేసింది. సీనియర్ న్యాయవాది హరీశ్‌సాల్వే అందుబాటులో లేకపోవడంతో వాయిదా వేయాలని చంద్రబాబు తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా కోరారు. మూడు వారాల తర్వాత విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. సీఐడీ తరఫు న్యాయవాది రంజిత్‌కుమార్ స్పందిస్తూ కౌంటర్ దాఖలుకు గతంలో సమయం తీసుకుని ఇప్పుడు మళ్లీ వాయిదా కోరుతున్నారని కోర్టుకు తెలిపారు. చంద్రబాబు తరఫున కౌంటర్ దాఖలు చేశారని చెప్పారు. విచారణకు తేదీని నిర్ణయించాలని కోరారు. తొలుత రెండు వారాల తర్వాత లిస్ట్ చేయాలని ఆదేశించిన ధర్మాసనం.. రంజిత్‌కుమార్ విజ్ఞప్తితో ఈనెల 26కి వాయిదా వేసింది.



# రైతుసంఘాల ఛలో ఢిల్లీ

- అష్టదిగ్బంధనం చేసిన ప్రభుత్వం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 12(శ్రీచక్ర):** రైతు సంఘాలు మరోసారి కదం తొక్కాయి. తమ డిమాండ్లు నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నాయి. మంగళవారం దేశ రాజధానిలో భారీ నిరసన తెలియజేస్తామని స్పష్టం చేశాయి. దీంతో అప్రమత్తం అయిన ప్రభుత్వం ఢిల్లీని దిగ్బంధనం చేసింది. ఈ క్రమంలో ఢిల్లీ సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ట్రాఫిక్ కూడా డైవర్ట్ చేశారు. రైతు సంఘాల నిరసన నేపథ్యంలో పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. రైతు సంఘాల నేతలు, రైతులు ఢిల్లీలోకి రాకుండా అడ్డుకునేందుకు సింఘు, ఘజీపూర్, తిక్రీ సరిహద్దుల వద్ద బ్యారికేడ్లను ఏర్పాటు చేశారు. సరిహద్దులో గల రహదారిపై మేకులను అమర్చామని పోలీసులు తెలిపారు. బారికేడ్లు దాటి రావాలని చూసే వారి వాహనాల టైర్లు పంక్చర్ అవుతాయని స్పష్టం చేశారు. ఢిల్లీలోకి ప్రవేశించే సరిహద్దుల గుండా భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. 1000 నుంచి 1500 మంది పోలీసులు విధులు నిర్వహిస్తారు. బస్టాండ్, మెట్రో స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, రహదారుల గుండా పోలీసులు విధుల్లో ఉంటారు. పంజాబ్ హర్యానా సరిహద్దులను ఇప్పటికే మూసివేశారు. ముందు జాగ్రత్త చర్యగా అంబాలా, కురుక్షేత్ర, కైతాల్, జింద్, హిసార్ జిల్లాల్లో మొబైల్ ఇంటర్నెట్ సేవలు, బల్క్ మేసెజ్ సర్వీసులను నిలిపివేశారు. పంటకు కనీస మద్దతు ధర, గతంలో నమోదు చేసిన కేసులు ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నెల 8వ తేదీన కేంద్ర మంత్రుల బృందం తొలి విడత జరిపిన చర్చలు జరిపినా కొలిక్కి రాలేదు.

## శ్రీచక్ర కావలెను శ్రీచక్ర
శ్రీచక్ర తెలుగు దినపత్రిక నందు
విజయవాడ ఆఫీస్‌లో పనిచేసేందుకు..
అకౌంటెంట్ జీతం : రూ. 12000-15000,
అర్హత : డిగ్రీ బీకాం, మార్కెటింగ్ అడ్వర్టైజ్మెంట్ మేనేజర్లు :
రూ.12000-20000 అర్హత : డిగ్రీ మరియు ఎంబీఏ
(అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును)
స్టేట్ బ్యూరో 9963361675

# విభజన సమస్యలకు చెల్లుచీటి !

ఎన్నికలకు మరెంతో సమయం లేదు. గత పదేళ్లుగా విబజన హామీలు గాలికి పోయాయి. ఎవరు కూడా పట్టించుకోవడం లేదు. కనీసం అభివృద్ది పనులను ప్రారంభించినా పరిస్థితి వేరుగా ఉండేది. తెలంగాణతో పోలిస్తే ఎపి ఓ రకంగా బాగా నష్టపోయింది. అక్కడ పదేళ్లుగా ఇద్దు ముఖ్యమంత్రులు మారినా ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా మారింది. కేంద్రాన్ని నిలదీసే స్థితిలో వైఎస్ జగన్ లేరు. అందుకే ఇప్పుడు కాంగ్రెస్ పగ్గాలు చేపట్టిన షర్మిల విభజన హామీలపై గట్టిగానే నిలదీస్తున్నారు. ఎపి విభజన జరిగాక ఇరు రాష్ట్రాలకు కేంద్రం నిర్మాణాత్మక సహకారం అందించలేక పోయింది. ఎపి రాజధానిపై కేంద్రం చేతులెత్తేసింది. విశాఖ స్టీల్ ఆందోళనలను పట్టించుకోలేదు. కడప ఉక్కును పక్కన పెట్టారు. బయ్యారం ఉక్కు ఊసే లేదు. ఇక ఏంచేశారో చెప్పడానికి బిజెపి వద్ద ఏమీ లేదు. ఆత్మనిర్భరభారత్ పేరుతో మోడీ పదేపదే మాటలు వల్లిస్తున్నా ప్రయోజనం శూన్యం అని తేలింది. కనీసం ఉభయరాష్ట్రాల మధ్య సమస్యలను పట్టించుకోలేదు. ఇప్పటికే కృష్ణా, గోదావరి జలవివాదాన్ని కూడా సత్వరంగా పరిష్కరించాలన్న ఆలోచన ప్రయత్నం చేయడంలేదు. కెఆర్ఎంబికి ప్రాజెక్టులను అప్పగించుకునే ప్రయత్నం చేస్తోంది. నీటి వాటాలను సమంగా పంచితే వివాదాలు రావు. ఈ విషయంలో కూడా కేంద్రం పెద్దన్న పాత్ర పోషిండం లేదు. అలాగే విభజన హామీలపై మాత్రం కేంద్రం నోరు మెదపడం లేదు. దీనిపై ఈ రెండు రాష్ట్రాలు నేరుగానే పోరాడాల్సిన అవసరం వచ్చింది. సమస్యలను నాన్చకుండా త్వరగా పోరాడితేనే మంచిది. ఎన్నికల ముందు అయినా విబజన సమస్యలపై ఇరు రాష్ట్రాల నేతలు పోరాడాలి. ఎపిలో మాత్రం నేతలు నిలదీయలేక పోతున్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు కేంద్రంతో సయోధ్యతో ఉన్నా కూడా లాభం చేకూరడంలేదు. స్థానిక బిజెపి నేతలు కూడా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సమస్యలు ప్రస్తావించి సాధించే తెలివిని ప్రదర్శించడంలేదు. అక్కడ వైసిపిని, ఇక్కడ కాంగ్రెస్‌ను విమర్శించడంలో స్థానిక బిజెపి నేతలు బిజీగా ఉన్నారు. దూకుడు రాజకీయాలతో, వారు చేస్తున్న విన్యాసాలు అభాసుపాలు చేస్తున్నాయి. మొత్తంగా విభజన వల్ల తెలంగాణ కొంత పురోగమిస్తున్నా ఎపిలో మాత్రం అలాంటి ఛాయలు కానరావడం లేదు. నాయకత్వ లోపం కూడా కారణంగా భావించాలి. దీనికి తోడు ఎపిలో ఇతర ప్రాంతీయ పార్టీలు కూడా పెద్దగా ముందుకు రావడం లేదు. ఈ క్రమంలో గత విభజన సమయంలో ఇచ్చిన హామీలను ముందుకేస్తే.. అసలు కేంద్రం ఎందుకిలా వ్యవహరించిందో అర్థం కావడం లేదు. విభజన హామీలు అమలు చేయకుండా కేంద్రం రాష్ట్రానికి ద్రోహం చేసినా వైసిపి, తెలుగుదేశం పార్టీలు పెద్దగా పోరాడడంలేదు. మోడీ బురిడీ కొట్టించి కాలయాపన చేయడంతో పదేళ్లు గడిపేశారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా కేంద్రం విధానాలపై రాజీపడకుండా ఎపి నేతలు పోరాడలేక పోతున్నారు. ఈ రెండు పార్టీల మధ్య ఉన్న వైరుధ్యాల కారణంగా కేంద్రం లాభపడుతోంది. గతంలో దీర్ఘకాలం బిజెపితో టిడిపి సాగించిన పొత్తు రాజకీయాలు కూడా దీనికి ఒక కారణం. ఇకపోతే అధికారంలోకి రాకముందు జగన్ ఇచ్చిన అనేకానేక సమస్యలు ఆచరణకు నోచుకోలేదు. గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేయడానికి, మూసేయడానికి వెనకాడలేదు. ఇప్పుడు జగన్ మోహన్‌రెడ్డి కూడా అదే పని చేస్తున్నారు. కృష్ణపట్నం జెన్‌కోను రాష్ట్ర ప్రభుత్వం అదానీకి ధారాదత్తం చేసింది. గంగవరం పోర్టును అప్పగించేశారు. సహకార చెక్కర, పాలసంఘాలను రెండు పార్టీలు దెబ్బతీశాయి. అందువల్ల మౌలికమైన ఆర్థిక విధానాలలో ఇద్దరికీ తేడా లేదు. తెలుగు ప్రజల భావోద్రేకాలకు అనుగుణంగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను మాటవరసకు వ్యతిరేకిస్తున్నప్పటికీ గట్టిగా నిలబడి తెగువతో పోరాటానికి ముందుకు రావటం లేదు. ప్రత్యేకహోదాను పక్కనపెట్టి ఇద్దరూ కీచులాడుకుంటున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు సంక్షేమ పథకాలను పోటీలు పడి ప్రకటిస్తుంటారు. ప్రతిపక్షంలో ఉంటే ఒక మాట, అధికారంలోకి వచ్చాక ఒక మాటగా వీరి తీరున్నది. నరేంద్రమోదీ నాయకత్వంలో బిజెపి రెండోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చి పదేళ్లు పూర్తికావస్తున్నా తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించకపోగా పొగపెట్టారు. ప్రస్తుత సందర్భంలో నరేంద్రమోదీ ఇకముందు ఏదో చేస్తారనో ఆశలు పెట్టుకుంటే అంతే సంగతలు. మళ్లీ ఎన్నికల్లో బిజెపి గెలుస్తుందన్న అంచనాలు ఉన్నాయి. మోడీని ఎదుర్కొనేందుకు సిద్ధమవుతున్న ప్రతిపక్షాల భవిష్యత్ అగమ్య గోచరంగా మారింది. అప్పటికీ ఇప్పటికీ ఆయన ధోరణి మారలేదు. కేంద్రమంత్రులు ఎందరు ఉన్నా వారంతా డమ్మీలే. అంతేగాకుండా అంతా నమో అంటూ స్మరించే స్థాయికి చేరుకునేలా చేశారు. తనకంటూ ఒక ప్రత్యేక అభిమాన భక్తగణాన్ని దేశ విదేశాల్లో రూపొందించుకోవడం లోనూ మోడీ విజయం సాధించారు. అందుకే మోదీని తీవ్రంగా విమర్శించే వారిని మించి ఆయనను గుడ్డిగా సమర్థించేవారు ఎక్కువగా ఉన్నారు. భారతీయ జనతా పార్టీకి బలం తానే అన్న రీతిలో ఇప్పుడు పార్టీ పరిస్థితి తయారయ్యింది. మోదీ, ఆయన విధానాల పట్ల వ్యతిరేకత పెరుగు తున్నా దానిని ఆయన లెక్క చేయడం లేదు. ఆర్థిక విధానాలు సవ్యంగా ఉన్నాయని, ధరలు అదుపులో ఉన్నాయని, నిరుద్యోగం నియంత్రణలో ఉన్నదని చెప్పేందుకు విపరీతమైన ప్రచారాలు వివిధ రూపాల్లో సాగుతున్నాయి. మోదీ నిరంకుశ, ఏకపక్ష విధానాల వల్ల దేశ సమస్యలే కాదు..ఉభయ తెలుగు రాష్ట్రాలకు కూడా సమీప దూరంలో పరిష్కారం అవుతాయనడానికి లేదు. ప్రధానమంత్రి సమాఖ్య స్ఫూర్తితో పనిచేస్తున్నారనడానికి లేదు. రాష్ట్రాలను గౌరవిస్తున్నానని చెప్పుకోవడం మినహా వారిని గుప్పిట్లో పెట్టుకునే ప్రయత్నాలు ఎప్పుడూ కొనసాగిస్తుంటారు. మోదీ ప్రత్యర్థులను బలహీనపరిచేందుకు కేంద్ర ఏజెన్సీలను అప్పుడప్పుడూ ప్రయోగి స్తూనే ఉంటారు. ఇకముందు కూడా ఇలాగే ఉంటారు. అలాగే ఉభయ రాష్ట్రాల సమస్యలను కూడా పట్టించుకుంటారన్న నమ్మకం కూడా లేకుండా పోయింది.

# నేరాల గుర్తింపులో సీసీకెమెరాలు కీలకం


- కేసుల పరిష్కారంలోనూ కీలకంగా ఫుటేజి
- నిందితుల పట్టివేతలో తోడ్పడుతున్న దృశ్యాలు
- శాంతి భద్రతల పరిరక్షణలోనూ ముఖ్య భూమిక

**హైదరాబాద్, ఫిబ్రవరి 12(శ్రీచక్ర):**

శాంతి భద్రతల పరిరక్షణలో సీసీకెమెరాల పాత్ర కీలకంగా మారింది. అందుకే వీటిని ఏర్పాటుఏ చేసేందుకు హైదరాబద్ సహా అన్ని ప్రాంతాల్లో పెద్ద ఎత్తున కృషి చేస్తున్నారు. ఇకపోతే హైదరాబాద్‌లో ఏర్పాటయిన సెంట్రల్ కమాండ్ కంట్రోల్ కార్యాలయం ద్వారా అన్ని జిల్లాలను అనుసంధానం చేస్తారు. అప్పుడు జిల్లాల్లో కూడా ఎప్పుడు ఏం జరిగినా ఇట్టే పసిగట్టే అవకాశం ఉంది. ప్రధాన కూడళ్లలో సిసి కెమెరాలు ఏర్పాటవుతున్నాయి. అలాగే కొందరు ఔత్సాహికుల ద్వారా కూడా ఏర్పాటు చేయిస్తున్నారు. ఇటీవల అనేక కేసుల్లో సిసి కెమెరాల ఫుటేజీ బాగా పనికి వస్తోంది. నేరస్తులను గుర్తించి పట్టుకోవడంలో అవి కీలకంగా మారాయి. కేసులను పసిగట్టి కూపీ లాగడంలోనూ బాగా పనికి వస్తున్నాయి. అందుకే కాలనీలు మొదలు,రోడ్లకు ఇరువైపులా వీటిని ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహి స్తున్నారు. దాతల నుంచి సహకారం తీసుకుని సిసి కెమెరాల ఏర్పాటును చేయిస్తున్నారు. సిసి కెమెరాలు ఉన్నచోట జరిగే నేరాల్లో త్వరాగా ఫలితాలు వస్తున్నాయని పోలీస్ అధికారులు కూడా ప్రకటించారు. ఇకపోతే నగరంలో పది లక్షల సీసీ కెమెరాల ఏర్పాటే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు గతంలోనే డిజిపి తెలిపారు. ప్రజా భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు అనివార్యమన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతోనే గొలుసు చోరీలను నివారించ గలిగారు. సీసీ కెమెరాలు అలసిపోయేవి కావని, 24గంటలు పనిచేస్తూనే ఉంటాయని, దీని ద్వారా నేరగాళ్ల ఆచూకిని త్వరగా గుర్తించే వీలుంటుందన్నారు. పోలీస్ సిబ్బంది ఉన్న ఎనిమిదిగంటల మాత్రమే నిఘా ఉండగలరని, అంతకుమించి ఉండే పరిస్థితి ఉండదన్నారు. ఒకవేళ నేరగాళ్లను గుర్తించిన కేసుల సమయంలో సాక్ష్యులుగా వీరు ఉండలేరని, అదే సీసీ కెమేరాలైతే నిజనిర్ధారణ వేగంగా అవుతుందన్నారు. కోర్టుల్లో కూడా సీసీ కెమెరాల ద్వారా ఎటువంటి సంశయం లేకుండా శిక్షలు విధించే అవకాశాలు ఉంటాయని డీజీపీ తెలిపారు. అందుకే నగరంలో అన్ని ప్రాంతాల్లో ఈ సీసీ కెమేరాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రధాన ప్రాంతాల్లో ఈ సీసీ కెమేరాలు ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రాన్ని నేరరహిత రాష్ట్రంగా తయారు చేసేందుకు పోలీస్‌శాఖ కృషి చేస్తున్నది. ప్రజల్లో భరోసా కల్పించేలా ముందుకు సాగుతున్నారు. ఇటీవల అనేక కేసుల పరిష్కారంలో సిసి కెమెరాల ఫుటేజీ కీలకంగా మారింది.

# ప్రాథఃస్మరనీయుడు థామస్ అల్వా ఎడిసన్


- విద్యుత్ వెలుగులు విరజిమ్మచేసిన మహానుభావుడు



ఆధునిక పరిజ్ఞాన ఆసరాతో, విద్యుత్ రంగంలో వచ్చిన అనూహ్యమైన మార్పులతో, మనిషి జీవన విధానం నేడు విద్యుత్ దీప కాంతులతో వెలిగిపోతున్నది. అయితే దాదాపు 150 సంవత్సరాల క్రితం పరిస్థితిని విశ్లేషిస్తే, నాడు మనిషి సూర్యుని వెలుగు మీదనే ఆధారపడి తన జీవితాన్ని కొనసాగించేవాడు. సహజ వనరులతో కొవ్వత్తులు, బుడ్డి దీపాలు ఉన్ననూ అవి కేవలం సంపన్నుల వరప్రసాదాలుగా ఉండేవి. నేటి ఆధునిక జీవన విధానంలో సామాన్యునికి కూడా విశేష భోగ వసతులు అందుబాటులో ఉన్నాయి. అందుకు కారణం తమ మెదడులోని ఆలోచనలకు పదునుపెట్టి సరికొత్త విధానాలను, సాంకేతిక వసతులను, పరికరాలను కనుగొన్న ఎందరో శాస్త్రవేత్తలు. ఆ కోవలోనే పయనిస్తూ తన పరిశోధనల ద్వారా విద్యుత్ రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులకు అంకురార్పణ చేసి, నేడు మనం అనుభవిస్తున్న అన్ని రకాల ఆధునిక పరిజ్ఞానానికి మూలపురుషుడు అయిన థామస్ ఆల్వా ఎడిసన్ నేడు ఆయన జయంతి..1847, ఫిబ్రవరి 11న, అమెరికాలోని ఒహాయో రాష్ట్రంలో మిలాన్ అనే పట్టణంలో జన్మించారు.. 1879 వ సంవత్సరం ఎడిసన్ కు తన జీవిత కాలంలో ఒక గొప్ప సంవత్సరం అని చెప్పాలి. ఆయనకే కాదు మనందరం నేడు విద్యుత్ దీపకాంతులతో పగలు రేయి అనే బేధం లేకుండా అన్ని పనులనూ చక్కగా చేసుకునేందుకు కారణం ఆ సంవత్సరమే. విద్యుత్ శక్తిని ఉత్పత్తి చేసే విధానాలను కనుగొని నాటికి ఏభై సంవత్సరాలు అయినను విద్యుత్ ఉపయోగించి కాంతిని సృష్టించే పక్రియ మాత్రం అందని ద్రాక్షపండే అయింది. ఎడిసన్ ఆ దిశగా పరిశోధనలు జరిపి ప్లాటినం ఫిలమెంట్ ను ఉపయోగించి పనిచేసే లైట్ బుల్బ్ రూపొందించారు. అది నిజంగా శాస్త్ర సాంకేతిక రంగంలో సరికొత్త మైలురాయి అని చెప్పవచ్చు.

# అమెరికా అగ్రరాజ్య నిర్మాతల్లో ఒకరు

**అబ్రహం లింకన్ జయంతి నేడు.**



**వాషింగ్టన్, ఫిబ్రవరి 12(శ్రీచక్ర):** భగవంతుడు సృష్టించిన మనుషులందరి లోనూ ఒకే రంగు గల రక్తం ప్రవహిస్తోంది. అయితే కొందరు పుట్టుకతో భాగ్యవంతులు, మరి కొందరు నిరుపేదలు. మనిషికి మనిషి గౌరవం ఇవ్వాల్సివస్తే ఎవరిని గౌరవించాలి. ధనవంతుడినా లేక పేదవాడినా లింకన్ని ప్రశ్నిస్తే.. ఎగాదిగా చూస్తాడు. ప్రతి ఒక్కరికీ ఆత్మగౌరవం ఉంటుందంటాడు. ఇదే విషయాన్ని త్రికరణశుద్ధిగా నమ్మినవాడు అబ్రహాం లింకన్! 1861.. అమెరికా గతిని మార్చేసిన సంవత్సరం. మానవతావాది, నిస్వార్థ ప్రజాస్వామ్య నేత అబ్రహాం లింకన్ ఈూ దేశ అధ్యక్ష పీఠాన్ని అధిరోహించారు. ఆయనకు ముందు 15మంది, తర్వాత చాల మంది ఆ పీఠం మీద కూర్చున్నారు. అయితే, ఎవరూ ఆయన స్థాయిని చేరుకోలేకపోయారు. ఇప్పటికీ అమెరికా ప్రజల ఆరాధ్య అధ్యక్షుడు లింకనే అంటే అతిశయోక్తి కాదు. అంతలా ఆయన అమెరికన్ల మనసులపై ముద్రవేశారు. 1809, ఫిబ్రవరి 12న అమెరికాలోని కెంటకీలో జన్మించాడు లింకన్. తండ్రి వడ్రంగి పనులు చేసేవాడు. చిన్నతనంలోనే విషజ్వరాల కారణంగా తల్లిని పోగొట్టుకున్నాడు. ఆర్థిక కష్టాల కారణంగా తరచూ వలసలు వెళ్లే కుటుంబంలో పెరగడంతో పెద్దగా చదువుకోలేదు. తల్లి మరణం తర్వాత తండ్రి మరో పెళ్లి చేసుకున్నాడు. అయితే సవతి తల్లి లింకన్‌పై ఎంతగానో వాత్సల్యం పెంచుకుంది. సొంతబిడ్డలాగా సాకేది. ఆమె పెంపకంలోనే లింకన్ నీతి, నిజాయతీలను ఒంటబట్టించుకున్నాడు. 'మనిషికి బాగా జీవితంలో అన్నిటికన్నా ముఖ్యమైనది ఆత్మగౌరవం' అన్న తన తల్లి మాటలు లింకన్ మనసులో చెరగని ముద్ర వేశాయి. ప్రతి మనిషికి ఆత్మగౌరవం ఉంటుందని మనస్ఫూర్తిగా నమ్మినవాడు లింకన్. అందుకే నలుపు, తెలుపు భేదాలను అంగీకరించలేకపోయాడు. దేశంలో నల్లవారు బానిసత్వంలో మగ్గుతుంటే సుస్థిరత ఎక్కడుంటుందని ప్రశ్నించాడు. - అందుకే.. దేశంలో బానిసత్వం, వర్ణవివక్షను రూపుమాపుతానని ప్రకటించాడు. 'ది డివైడెడ్ స్పీచ్' పేరుతో ఆయన చేసిన ప్రసంగం అమెరికన్ల భవిష్యత్తునే మార్చివేసింది. మనుషులంతా సమానమని, వర్ణభేదం వద్దంటూ లింకన్ ఇచ్చిన పిలుపు చాలామందిని కదిలించింది. లింకన్ అమెరికా అధ్యక్షుడయ్యేలా చేసింది. నల్లవారి అభ్యున్నతి కోసం లింకన్ మరింత ముందుకెళ్లాడు. వీరికి ఓటు హక్కు కల్పిస్తానని ప్రకటించాడు. దీంతో కొందరు శ్వేత జాతీయులు లింకన్పై కుట్రపన్నారు. అంతమొందించేందుకు ప్రయత్నిం చారు. రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన లింకన్ను 1865 ఏప్రిల్ 15న జాన్ విల్కిస్ బూత్ అనే డ్రామా నటుడు తుపాకీతో కాల్చిచంపాడు. అమెరికా అగ్రరాజ్యంగా అవతరించేందుకు పునాదులేసిన లింకన్ మరణంతో ప్రపంచం నివ్వెరపోయింది. ఆ దేశ చరిత్ర నుంచి ఓ దార్శనికుడు కనుమరుగయ్యాడు.

# తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం

- హుక్కా కేంద్రాలను నిషేధిస్తూ చట్టం
- పొగాకు ఉత్పత్తుల ప్రచరాంపైనా రాష్ట్రం నిషేధం
- ఏకగ్రీవంగా ఆమోదించిన శాసనభ

**హైదరాబాద్, ఫిబ్రవరి 12(శ్రీచక్ర):**

తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. హుక్కాపై నిషేధం విధించింది. తెలంగాణలో హుక్కా కేంద్రాలను నిషేదించే సవరణ బిల్లును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరపున మంత్రి శ్రీధర్ బాబు బిల్లు ప్రవేశ పెట్టగా సభ ఆమోదించింది. బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినందుకు సభకు మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి యువతను కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. సిగరెట్ పొగ కంటే హుక్కా మరింత హానికరమని చెప్పారు. యువతకు హుక్కా వ్యసనమయ్యే అవకాశం ఉందన్నారు. హుక్కా అనేది సిగరెట్లతో పోల్చితే వెయ్యి రెట్లు హానికరం. ఒక సిగరెట్‌తో పోల్చితే, ఒక హుక్కా సెషన్‌లో దాదాపు 125 రెట్లు పొగ, 25 రెట్లు తారు , 2.5 రెట్లు నికోటిన్, 10 రెట్లు కార్బన్ మోనాక్సైడ్ విడుదలవుతుంది. ఒక్కసారి హుక్కాకు అలవాటు అయితే.. యువత దానికి బానిసలవుతారు. ఈ పోకడ ఇటీవల కాలంలో బాగా పెరిగింది. ఈ క్రమంలోనే తెలంగాణలోని యువత, ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టిన కాంగ్రెస్ సర్కార్ హుక్కాను.. హుక్కా సెంటర్లను శాశ్వతంగా బ్యాన్ చేస్తూ అసెంబ్లీలో బిల్లు పాస్ చేసింది. హుక్కా నిషేధం బిల్లుపై సభలో ఎలాంటి చర్చ లేకుండానే అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. ఈ బిల్లు రాకతో.. ఇక నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హుక్కా సెంటర్లు క్లోజ్ అవ్వనున్నాయి. హుక్కా నిషేధం వెంటనే అమల్లోకి వస్తుంది. హుక్కాకు సంబంధించిన ఉత్పత్తులను కూడా అమ్మటం, కొనటం నేరంగా పరిగణించబడుతుంది. నాలుగోరోజు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాక కీలక బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది.తెలంగాణలో హుక్కా కేంద్రాలను నిషేధించే సవరణ బిల్లును సీఎం రేవంత్ రెడ్డి తరపున మంత్రి శ్రీధర్ బాబు బిల్లు ప్రవేశ పెట్టగా సభ ఆమోదం తెలిపింది. బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినందుకు సభకు మంత్రి శ్రీధర్ బాబు దన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ హుక్కా సెంటర్లపై నిషేదం అవసరమని అన్నారు. యువత ధూమపానానికి వ్యసనమయ్యే అవకాశం ఉందన్నారు. పొగకంటే హుక్కా మరింత హానికరమని చెప్పారు. అంతకుముందు దివగంత సభ్యులకు శాసనసభలో సంతాపం తెలిపారు. ఫిబ్రవరి 4న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలోనే హుక్కా నిషేధంపై నిర్ణయం తీసుకున్నా అధికారికంగా ప్రకటించలేదు. హుక్కా అనేది సిగరెట్లతో పోల్చితే వెయ్యి రెట్లు హానికరం.. ఒక్కసారి హుక్కాకు అలవాటు అయితే.. యువత బానిసలుగా మారిపోతారు. ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్రంలోని యువత, ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం. హుక్కాను.. హుక్కా సెంటర్లను శాశ్వతంగా నిషేధం విధిస్తూ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టింది. హుక్కా నిషేధంపై బిల్లును సభలో ఎలాంటి చర్చ లేకుండానే అన్ని పార్టీలు ఒకగ్రీవంగా ఆమోదం తెలిపాయి. ఈ బిల్లు రాకతో.. ఇక నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హుక్కా సెంటర్లు మూతపడనున్నాయి. హుక్కా నిషేధం అమల్లోకి వస్తుంది. హుక్కాకు సంబంధించిన ఎలాంటి ఉత్పత్తులను అమ్మటం, కొనటం నేరం. సిగరెట్, పొగాకు సంబంధిత ఉత్పత్తులు, వినియోగానికి సంబంధించి యాడ్స్.. అంటే ప్రకటనలను కూడా తెలంగాణ రాష్ట్రంలో నిషేధిస్తూ ప్రభుత్వం చట్టం తీసుకొచ్చింది. ఈ మేరకు సోమవారం అసెంబ్లీలో బిల్లుకు ఆమోదం తెలిపింది. సీఎం రేవంత్ రెడ్డి తరపున మంత్రి శ్రీధర్ బాబు బిల్లును ప్రవేశపెట్టగా ఎలాంటి చర్చ లేకుండా సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఏకగ్రీవంగా బిల్లును ఆమోదించినందుకు తోటి సభ్యులకు మంత్రి శ్రీధర్ బాబు దన్యవాదాలు తెలిపారు. యువత ధూమపానానికి దూరంగా ఉండాలని ఇందుకు దూమపానం, పొగాకు సంబంధించి ఎలాంటి యాడ్స్ ను ఇవ్వకూడదని ప్రభుత్వం నిర్ణయించినట్టు చెప్పారు. అసెంబ్లీ సమావేశాలు నాలుగో రోజు ప్రారంభమయ్యాయి. అసెంబ్లీలో సోమవారం హుక్కా సెంటర్లపై నిషేదం విధిస్తూ బిల్లును ఆమోదించారు. పొగ కంటే హుక్కా మరింత హానికరమని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు.

# వార్డుల్లో కళ్ళకు కట్టినట్లు అభివృద్ధి

- మూడేళ్ళలోనే రూ.720 కోట్లతో నగరాభివృద్ధి
- మేయర్ బి.వై. రామయ్య, ఎమ్మెల్యే హాఫీజ్

**కర్నూలు, ఫిబ్రవరి 12(శ్రీచక్ర):**


నగరంలో ప్రతి వార్డులో కళ్ళకు కట్టినట్లు అభివృద్ధి కనబడుతుందని నగర మేయర్ బి.వై. రామయ్య, ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ పేర్కొన్నారు. సోమవారం 46వ వార్డులో పలు కాలనీల్లో రూ.2.65 కోట్ల అభివృద్ధి పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో శిలాఫలకాల నిర్మాణాలు మాత్రమే చాలా బాగా జరిగాయని ఎద్దేవా చేశారు. పాలకవర్గం వచ్చినా మూడేళ్ళలో రూ.720 కోట్లతో 1736 రకాల అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. ఇందులో ఎన్నో కీలకమైనవి ఉన్నాయనన్నారు. మౌలిక సదుపాయాల కల్పనతో పాటు తాగునీటి ఎద్దడి నివారణ, క్లీన్ అండ్ గ్రీన్ వంటి పనులకు కూడా ప్రాధాన్యత ఇచ్చామన్నారు. ముందెన్నడూ లేని విధంగా ఒక్కక్క పార్కును ఒక ప్రత్యేకతతో అభివృద్ధి చేశామని, యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేశామన్నారు. ఇలాంటి పాలనా మరెవరికీ సాధ్యం కాదన్నారు. ఎమ్మెల్యే హాఫీజ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో శంకుస్థాపనలు తప్ప ప్రారంభోత్సవాలు ఎక్కడైనా కనబడ్డాయా అని ప్రశ్నించారు. తమ కార్యకర్తలకు కమిషన్ల కోసం నామమాత్రంగా అందులో కూడా నాసిరకమైన పనులు చేపట్టినా ఘనత టిడిపికే దక్కిందన్నారు. ఎటువంటి



అవినీతికి ఆస్కారం లేకుండా, నాణ్యతలో రాజీ పడకుండా ఈ ఐదేళ్ళలో కళ్ళకు కట్టినట్లు అభివృద్ధి చేశామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, స్టాండింగ్ కమిటీ సభ్యుడు శ్రీనివాసరావు, ఎంఈ షాకీర్, డిఈఈ నరేష్, ఏఈ, ప్రవీణ్ కుమార్ రెడ్డి, స్థానిక నాయకులు సురేష్, ఆంజనేయులు, కమల్ బాషా, బాస్కర్ రెడ్డి, మల్లికార్జున, చందు, అంజి, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

## కరువు సహాయక చర్యలు చేపట్టాలి

- రైతు సంఘం ధర్నా




**పెద్దకడబూరు, ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) :**

కరువు మండలాల్లో సహాయక చర్యలు చేపట్టాలని సోమవారం పెద్దకడబూరులోని మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పరమేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తిక్కన్న మాట్లాడుతూ జిల్లాలో పేరుకు మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించారని, ఇప్పటి వరకు ఎటువంటి సహాయక చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. కరువు కారణంగా పంటలు నష్టపోయిన రైతులందరికీ ఎకరాకు రూ. 10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన పంటలకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంటల భీమా పరిహారం ఎకరాకు రూ. 20 వేలు నుంచి 50 వేలు ఇవ్వాలని కోరారు. జిల్లాలో తుగ్గలి, క్రిష్ణగిరి మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని, వలసల నివారణకు ఉపాధి పనులు కుటుంబానికి 200 రోజులు పెట్టాలని కోరారు. రాష్ట్రంలో కరువు, తుఫానుతో నష్టపోయిన రైతులందరినీ ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు రూ. 2 లక్షల వరకు రైతుల రుణాలు మాఫీ చేయాలని కోరుతూ తహసీల్దార్ సురేష్ బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన జొహరాపురం ముస్లిం యువకులు



**కర్నూలు, ఫిబ్రవరి 12(శ్రీచక్ర):**

కర్నూలు నగరంలోని 18వ వార్డు జొహరాపురానికి చెందిన ముస్లిం యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. సోమవారం జొహరాపురంలో జరిగిన ఈ కార్యక్రమంలో కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ కర్నూలు మున్సిపల్ కార్పోరేషన్‌లో జొహరాపురం ప్రాంతానికి అత్యధిక నిధులు కేటాయిస్తానని టి.జి భరత్ చెప్పారు. తన తండ్రి టి.జి వెంకటేష్ హయాంలోనే జొహరాపురంలో అభివృద్ధి జరిగిందన్నారు. ఇక్కడి ప్రధాన సమస్య అయిన డంప్ యార్డును తీసివేయించారని, రోడ్లు, డ్రైనేజీలు, వాటర్ ట్యాంకులు ఆయన నిర్మించారన్నారు. ముస్లిం యువకులు పెద్ద ఎత్తున తనకు మద్దతు తెలపడం సంతోషంగా ఉందన్నారు. కుల మత బేధాలు లేకుండా ప్రజలందరికీ తాను మంచి చేస్తానని యువతకు టి.జి భరత్ హామీ ఇచ్చారు. ఈ ప్రభుత్వంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తాను గెలిచిన తర్వాత సమస్యలన్నీ ఒక పద్దతిగా పరిష్కరిస్తానని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో రఫిక్, రియాజ్, నబి, ఇమ్రాన్, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు శ్రీనివాసమూర్తి, జనసేన ఇంచార్జి అర్షద్, టిడిపి నేతలు మోహన్, మెహబూబ్, వెంకటేశ్‌గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఆనంద్, శాంతమ్మ, చిట్టెమ్మ, బూత్ ఇంచార్జీలు, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి, రాజరాజేశ్వరీ దేవిని పూజించిన ఎమ్మెల్యే దంపతులు





**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) :**

ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి, కౌన్సిలర్ రాచమల్లు రమాదేవి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా సోమవారం ప్రొద్దుటూరు రామేశ్వరంలోని ప్రసిద్ద శైవ క్షేత్రం శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి ఆలయంలో (శివాలయం) రామలింగేశ్వర స్వామిని, శ్రీ రాజ రాజేశ్వరి దేవి అమ్మవారిని, దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు వారిని సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

**ఆత్మీయుల సమక్షంలో కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే..**

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆయన చేత కేక్ కట్ చేయించిన వైఎస్ఆర్సిపి పార్టీ ముఖ్య నేతలు ఆయనకు ఆయన సతీమణికి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఎంపిపి శేఖర్ యాదవ్, కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి, ఆర్సీపిఈ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, నాయకులు కల్లూరు నాగేంద్ర రెడ్డి, భీమునిపల్లె నాగరాజు, కసిరెడ్డి మహేశ్వర రెడ్డి, స్నూకర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే గూడ్స్ హమాలీల సమస్యలు డిఆర్‌ఎంకు దృష్టికి : ఏఐటీయూసీ

**కడప సిటీ, ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) :**



కడప రైల్వే స్టేషన్ లో గూడ్స్ షెడ్ హమాలీలు తమ సమస్యలు దీర్ఘకాలికంగా పరిష్కారానికి నోచుకోక ఇబ్బందులు పడుచున్నన్నారని తక్షణ మే పరిష్కరించాలని సోమవారం కడప రైల్వే స్టేషన్ పరిశీలనకు వచ్చిన డిఆర్ఎమ్ విన్నీత్ సింగ్ కు రైల్వే గూడ్స్ హమాలీ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ )అధ్యక్ష కార్యదర్శులు కేసి.బాదుల్లా, ఎస్ మహబూబ్ బాషా లు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హమాలి కార్మికులకు మౌలిక వసతులైన తాగునీరు ఉపయోగించే ఫ్రిడ్జ్ చెడిపోవడంతో ప్రస్తుతం వేసవికాలం ప్రారంభం కావడంతో తీవ్రఇబ్బందులు పడుతున్నారని,యూనియన్ కార్యాలయం పైన నీటి ట్యాంకు ఏర్పాటు చేసి ప్యూరిఫైడ్ ఫిల్టర్స్ బిగించాలని గత ఆరు నెలల ముందు డీఆర్‌ఎంకి విన్నవించిన నేటికి పరిష్కారానికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. యూనియన్ కార్యాలయం పక్కనే రైల్వే లైనుకు ఉపయోగించిన సిమెంటు (దిమ్మెలు)పొల్లు పక్కనే ఉంచడం మూలంగా వాటి క్రిందికి మురికి నీరు నిల్వ ఉండి పాములు, తేళ్లు తిరుగుచున్నాయని వాటిని తొలగించి స్కూటర్ పార్కింగ్ కొరకు షెడ్డు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. మరుగుదొడ్లు కూడా కార్యాలయం ఆవరణలో కాకుండా బయటకు తరలించి తగినన్ని నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే గూడ్స్ షెడ్ హమాలి యూనియన్ నాయకులు పాల్, శ్రీను, చిన్న ఓబులేసు ,గంగయ్య, సుబ్బరామ్, సూరి ,మల్లీ, రంగనాయకు లు పాల్గొన్నారు.

## విద్యుత్ కోతలపై మూల వంక సబ్ స్టేషన్ వద్ద రైతు సంఘం ధర్నా.




**కడప సిటీ, ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) :**

కరెంటు కోతలతో పంటలుఎండుతున్నాయని సోమవారంకడప జిల్లాలోచింత కొమ్మదిన్నెమండలంమూల వంక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం కడప జిల్లా కార్యదర్శి బి దస్తగిరిరెడ్డిమాట్లాడుతూ మండలంలో ఉద్యానవనపంటలు, అరటి, ఆకుతోటలు చీని ,బొప్పాయి,నువ్వు, వేరుశనగ పంటలు బోర్ల కింద సాగు చేశారని, కరెంటు కోతలతో పంటలకు నష్టం వాటిల్లుతుందని ఆయన తెలిపారు. 9 గంటలువస్తున్నకరెంటుప్రస్తుతం7:గంటలు వస్తున్నదనిఅదికూడా ఎప్పుడుపడిత అప్పుడుకరెంటుతీస్తున్నారని ఆయన వాపోయారు. కరెంటుకోతలపైమండల విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్ చేస్తేనిర్లక్ష్యంగాసమాధానంచెబుతున్నారని ఆయన అన్నారు. సీకే దిన్నె మండలాన్ని ప్రత్యేకదృష్టిలోఉంచుకొని తొమ్మిదిగంటలు కరెంటునిరంతరయంగా సరఫరాచేయాలని ఆయనకోరారు.కరెంటుకోతలనునివారించకపోతే ఆందోళన పోరాటాలకు శ్రీకారం సుడతామని ఆయనహెచ్చరించారు. ఈనిరసన కార్యక్రమంలోఏపీరైతుసంఘం జిల్లా అధ్యక్షులు గోపాలకృష్ణయ్య,నాయకులుచిన్నసిదయ్య హరి, సిద్ధయ్య రమణ రెడ్డి, వీరయ్య, రైతులు తదితరులుపాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్ సెషన్ -1 తుది కీ విడుదల

**న్యూఢిల్లీ :** దేశంలోని ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన జేఈఈ మెయిన్ తొలి విడత పరీక్షల తుది ఆన్సర్ కీ 2024 విడుదలైంది. జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు ఈ పరీక్షలను నిర్వహించిన జాతీయ పరీక్షల సంస్థ సోమవారం పేపర్ -1 'ఫైనల్ ఆన్సర్ కీ'ని విడుదల చేసింది. త్వరలోనే ఫలితాలను ఫలితాలను వెల్లడించనుంది. జేఈఈ మెయిన్ సెషన్-1 పరీక్షకు దేశ వ్యాప్తంగా 12,95,617మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా.. 12,25,529 మంది హాజరైన సంగతి తెలిసిందే.

## టిడిపిని గెలిపించేందుకు యువత కష్టపడాలి

- కర్నూలు టిడిపి ఇంచార్జి టి.జి భరత్



**కర్నూలు, ఫిబ్రవరి 12(శ్రీచక్ర):**

వచ్చే ఎన్నికల్లో కర్నూల్లో తెలుగుదేశం పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. సోమవారం నగరంలోని మౌర్య ఇన్‌లో 18వ వార్డు జొహరాపురానికి చెందిన మహిళలు, యువకులు.. టిడిపి యువ నాయకుడు ఆనంద్ యువసేన ఆధ్వర్యంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. టి.జి భరత్ వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టి.జి భరత్ మాట్లాడుతూ తాను గెలిచిన వెంటనే జొహరాపురాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. యువత ఈ రెండు నెలలు కష్టపడాలని సూచించారు. తాను గెలవడం వల్ల కర్నూలు మొత్తం బాగుపడుతుందని చెప్పారు. పార్టీలో చేరిన వారిలో సతీష్, భరత్, అశోక్, గిరి, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత బాబ్జీ, తదితరులు పాల్గొన్నారు.

## జమా అతె ఇస్లామీ హింద్ బహిరంగ సభ ప్రచార పత్రాలు విడుదల

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) :**




నేడు జమా అతె ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు పట్టణంలో గొప్ప బహిరంగ సభ నిర్వహిస్తున్నామని జమా అత్ పట్టణ అధ్యక్షులు షఫివుల్లాహ్ తెలిపారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో వారు ఈ విషయమై ప్రచార పత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జమా అతె ఇస్లామి హింద్ ఆంధ్రప్రదేశ్ శాఖ వారి ఆధ్వర్యంలో ఈనెల 8 నుండి18 వరకు నిర్వహిస్తున్న మత్తు పదార్థాలను నిర్మూలిద్దాం౹- ఉత్తమ సమాజాన్ని నిర్మిద్దాం అనే ఉద్యమంలో భాగంగా జమాఅతె ఇస్లామి హింద్ ప్రొద్దుటూరు శాఖ ఆధ్వర్యంలో నేటి సాయంత్రం 6:30 గంటలకు స్థానిక పెన్నానగర్ లోని భారత్ ఫంక్షన్ హాల్ లో ఒక గొప్ప బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమా అతె ఇస్లామి హింద్ జాతీయ ఉపాధ్యక్షులు జనాబ్ మౌలాన వలియుల్లాహ్ సయ్యది, ఫలాహి, జమాఅతె ఇస్లామి హింద్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు జనాబ్ మహమ్మద్ రఫీఖ్ హాజరు కానున్నారని వివరించారు. కావున ప్రొద్దుటూరు పుర ప్రజలు కుల,మతాలకు అతీతంగా ఈ సభకు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. స్త్రీ లకు కొరకు ప్రత్యేక ఏర్పాటు కలదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమా అతె ఇస్లామీ హింద్ ప్రొద్దుటూరు మీడియా కార్యదర్శి షరీఫ్, సభ్యులు మహబూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతమే ధ్యేయం

- అధికార ప్రతిపక్ష పార్టీలు దొందు దొందే
- కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి
- సుధాకర్ బాబు



**కడప సిటీ, ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) :**

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే ధ్యేయంగా ముందుకు వెళు_న్నామని కడప పార్లమెంట్ నియోజకవర్గ కోఆర్డినేటర్ సుధాకర్ బాబు వెల్లడించారు. అధికార ,ప్రతిపక్ష పార్టీలు రాష్ట్రాన్ని, దేశాన్ని సర్వనాశనం చేస్తున్నాయని, వారి తప్పులను కాంగ్రెస్ పార్టీ ఎత్తిచూపుతూ ముందుకు వెళ్లడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ తులసి రెడ్డి జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాముల తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో నాయకులను బూత్ లెవెల్ కార్యకర్తలను సమన్వయపరుస్తూ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని ఆయన కోరారు. తెలుగుదేశం పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వల్ల ప్రజలకు నష్టం తప్ప లాభం ఏమి లేదన్నారు. కర్ణాటక తెలంగాణలో మాదిరిగా ఆంధ్రప్రదేశ్ లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఇంద్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా చైర్మన్ తులసి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో దుష్ట చతుష్టయ పాలన నుండి రాష్ట్రాన్ని మనము రక్షించాలని పిలుపునిచ్చారు. అరకు లోయ ఒకప్పుడు కాఫీకి ప్రసిద్ధి అని, ప్రస్తుతం గంజాయి సాగుతో దేశంలో ప్రధాన పాత్ర పోషిస్తుందని అన్నారు. అప్పుల ఆంధ్ర ప్రదేశ్, అవినీతి ఆంధ్ర ప్రదేశ్ గా మారిందన్నారు. బిజెపి బానిస పార్టీలు (వైకాపా టీడీపీ జనసేన) రాష్ట్ర ప్రజల పరువు తీస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ 2024 లో అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఆరు సూత్రాల కార్యక్రమం అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. విలేకరుల సమావేశం అనంతరం నియోజకవర్గ కోఆర్డినేటర్లతో మండల పట్టణ అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సత్తార్ ,రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్ డి విజయ జ్యోతి, నగర అధ్యక్షులు విష్ణు ప్రీతం రెడ్డి, ప్రొద్దుటూరు అసెంబ్లీ కన్వీనర్ సుబ్రహ్మణ్యం శర్మ, రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ ,పూల నజీర్, శామలమ్మ, మధు రెడ్డి ,పాలగిరి శివ, కదిరి ప్రసాద్ గౌడ్, అరిపుల్ల నరసింహారెడ్డి, ఉత్తన్న కృష్ణారెడ్డి , కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి ,పుష్పరాజు, నాగూర్ యేసయ్య, రాజేష్ జిలాని భాష, రామాంజనేయులు, పీర్ల రషీద్, శ్రీకాంత్, శివ ,చిన్నపరెడ్డి, అచ్యుత రాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) :**



పట్టణంలోని శ్రీరాములపేటలో వున్న ఎమ్మెల్సీ ఆర్ రమేష్ యాదవ్ కార్యాలయంలో సోమవారం వైయస్సార్ జిల్లాలోని పలు గ్రామాలకు చెందిన నలుగురికి వైద్యానికి అయిన ఖర్చులకు ప్రభుత్వం సీఎం సహాయనిధి నుండి మంజూరు చేసిన సుమారు 3 లక్షల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, కడప ఎంపీ అవినాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## చినగరువు గ్రామంలో నూతన చర్చి ప్రారంభం

- పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

**భీమవరం,ఫిబ్రవరి 12(శ్రీచక్ర) :**



భీమవరం మండలం చినగరువు గ్రామంలో సెయింట్ థామస్ లూథరన్ దేవాలయం నూతన మందిర ప్రతిష్ఠ కార్యక్రమం సోమవారం అట్టహాసంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ముందుగా ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. గ్రామస్తులంతా కలిసి నూతన చర్చిని నిర్మించుకోవడం సంతోషకరమని అన్నారు. ప్రజల మధ్య ఐక్యత ఉండడంవల్లనే శాంతి నెలకొంటుందని, ఇటువంటి మంచి కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. ఈ సందర్భంగా సంఘ పెద్దలను, గ్రామస్తులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షులు పేరిచర్ల విజయ నరసింహారాజు, గ్రామ సర్పంచ్ రావూరి లాజరస్, కొట్టు కుటుంబరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు పుచ్చకాయల యాకోబు, సంఘ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరులో మోటార్ సైకిళ్లు దొంగ అరెస్ట్..!





- 21మోటార్ సైకిళ్ళు స్వాధీనం
- ఎస్పీ సిద్దార్థ్ కౌశల్

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) :**

ప్రొద్దుటూరు పట్టణంలోని సింగం ఫంక్షన్ హాల్ కు సమీపంలో ఉన్న మోటర్ సైకిల్ దొంగ బత్తల అంకయ్య ను అరెస్టు చేసి అతని ఆధీనంలో ఉన్న 21 మోటార్ సైకిళ్ళను స్వాధీన పరుచుకున్నట్లు జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ తెలిపారు. సోమవారం స్థానిక త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో ఆయన విలేకరులకు వివరాలు వెల్లడించారు. జిల్లాలోని మండల కేంద్రమైన దువ్వూరు షావు కార్ల వీధి, అశోక్ నగర్ కు చెందిన బత్తల అంకయ్య ప్రొద్దుటూరు ఆ చుట్టుపక్కల మోటార్ సైకిళ్లు దొంగతనం చేసినట్టు వచ్చిన పక్కా సమాచారం మేరకు అతనిని అదుపులోకి తీసుకుని విచారించగా అన్ని విషయాలు బయట పడ్డాయని ఆయన వివరించారు. చాపాడు మండలం చిన్నవరదాయపల్లె గ్రామానికి చెందిన గొర్ల ఈశ్వరయ్య గత నెల 26 వ తేదీన మధ్యాహ్నం సమయంలో ప్రొద్దుటూరు పాత బస్టాండ్ ముందర పార్క్ చేసి తన పని ముగించుకుని తిరిగి వచ్చి చూడగా అక్కడ తన మోటార్ సైకిల్ లేదని గమనించి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో అతను ఫిర్యాదు చేశారన్నారు.ఆ ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేయడం జరిగిందన్నారు.సదరు కేసు విచారణలో భాగంగా ఈ దిన అన సో వారం ముద్దాయి గురించి రాబడిన నమ్మక మైన సమాచారం పైన కడప జిల్లా ఎస్పీ, ప్రొద్దుటూరు డిఎస్పీ ఉత్తర్వుల మేరకు ముద్దాయిని ప్రొద్దుటూరు టౌన్ పొట్టిపాడు రోడ్ లోని సిగం ఫంక్షన్ హాల్ కు దగ్గరలో అరెస్ట్ చేసి అతని వద్ద టీవీఎస్ హెచ్ ఎల్ ఎపి 39-బిఎల్-2069 అను మోటార్ సైకిల్ ని స్వాధీన పరుచుకోవడమైందన్నారు. సదరు ముద్దాయి అరెస్ట్ సమయంలో పైన తెలిపిన మోటార్ సైకిలే కాకుండా మరో 20 మోటార్ సైకిళ్ళ ను దొంగతనం చేసినట్లు వాటిని ప్రొద్దుటూరు టౌన్ అవుట్ కట్స్ లో పాడుబడిన ఒక ఇంటిలో దాచి ఉంచినానని ఒప్పుకున్నందున, సదరు ముద్దాయి దొంగిలించి దాచి ఉంచిన మోటార్ సైకిళ్ళ ను కూడా ప్రొద్దుటూరు టౌన్ అవుట్ కట్స్ లో పాడుబడిన ఒక ఇంటిలో నుండి ఈ కేసులో తదుపరి చర్యల నిమిత్తం స్వాధీన పరుచుకోవడమైందని ఆయన తెలిపారు.వాటి మొత్తం విలువ సుమారు 15,00,000 లక్షల రూపాయలు ఉంటుందని ఆయన తెలిపారు.ఈ కేసులో ముఖ్య పాత్ర పోషించిన సిబ్బంది ఇన్స్పెక్టర్ కె.వెంకట రమణ, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు,పిసిలు తిరుమలయ్య, దస్తగిరి, లక్ష్మి కాంత్ రెడ్డి, ధనంజేయ ఇతర సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## 200 మంది వృద్ధులకు ఎక్స్ ఎల్ 10 ఫాంబర్స్ పంపిణీ

**భీమవరం, ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) :**



వృద్ధాప్యంలో లేవలేని స్థితిలో ఉన్నవారికి మలమూత్ర విసర్జనకు ఎక్స్ ఎల్ 10 ఫాంబర్స్ వినియోగిస్తారని, వీటిని ఎక్కువగా ఆసుపత్రిలో వినియోగిస్తారని సెయింట్ మేరీస్ హాస్పిటల్ సుపరింటెండెంట్ సిస్టర్ మేరీ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో సెయింట్ మేరీస్ హాస్పిటల్ లో కుష్ఠు, వృద్ధులకు దాతల సహకారంతో ఎక్స్ ఎల్ 10 ఫాంబర్స్ పంపిణీ చేశారు. మేరీ మాట్లాడుతూ సెయింట్ మేరీస్ హాస్పిటల్ ద్వారా వృద్ధాశ్రమం లకు అందిస్తామని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ కొంతమంది వృద్ధుల అవస్థలను చూసి అడ్వకేట్ రఘును సంప్రదించగా చాలా విలువైన ఫాంబర్స్ ను 200 ఉచితంగా ఆసుపత్రికి అందించారని తెలిపారు. కార్యక్రమంలో సిస్టర్ డాక్టర్ గ్రేసమ్మ, సిస్టర్ సెలీన్, సిస్టర్ అర్మాధ, సిస్టర్ లిస్సి తదితరులు పాల్గొన్నారు.

## సుస్థిర పాలకులను ఎన్నుకోవడానికి ఓటు వజ్రాయుధం

**భీమవరం, ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) :**

18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటును సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని, ఓటు విలువ తెలియక చాలా మంది ఓటును వేయడం నిర్లక్ష్యం చేస్తున్నారని జిల్లా రెవెన్యూ అధికారి శివనారాయణ రెడ్డి, జిల్లా ఈఅర్ఓ కే అప్పారావు, డీఈవో అర్ వెంకట రమణ, డిఎంహెచ్ వో జి మల్లేశ్వరరావు అన్నారు. కలక్టరేట్ స్పందన కార్యాలయం వద్ద శ్రీవిజ్ఞానవేదిక, రెవెన్యూ శాఖ అధ్వర్యంలో ఓటు అవగాహనా - ఓటు విలువ - ఓటు అవశ్యకతపై అవగాహనా సదస్సు ప్రతిజ్ఞ నిర్వహించారు. వారు మాట్లాడుతూ సుస్థిర పాలకులను ఎన్నుకోవడానికి ఓటు వజ్రాయుధమని అన్నారు. ఓటును పవిత్రంగా స్వచ్ఛందంగా నీతి నిజాయితీతో వేసినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యానికి మార్గ దర్శకమని, ఓటును వేసే ముందు ఒకటికి రెండు సార్లు ఆలోచించి సమర్థవంతమైన నాయకత్వానికి ఓటు వేయాలని అన్నారు. సంఘటితంగా అందరం సుస్థిర పాలకులు ఎన్నుకోవాలని, ఎటువంటి ప్రలోభాలకు లొంగ కూడదని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి ఓటర్ చైతన్య ప్రతిజ్ఞ నిర్వహించి ఓటు కోసం ప్రతి పౌరుడు బాధ్యతగా వేయడానికి వేయించడానికి కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డిఈ ఖాన్, స్పందన కు వచ్చిన అర్జిదారులు తదితరులు పాల్గొన్నారు.




## బీసీలు ఓటర్లగానేనా నాయకులు కాకూడదా



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) :**

బీసీలు ఓటర్లగానేనా వుండాలా, నాయకులు కాకూడదా అని బీసీల ఐక్యవేదిక నాయకులు ప్రశ్నించారు. సోమవారం స్థానిక పద్మశాలి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రొద్దుటూరులో ఎమ్మెల్యే గా బీసీలు ఎందుకు కాకూడదు అన్న నినాదంతో బీసీలు సంఘటితంగా ఏకమై ఈనెల 18 న నిర్వహించే బీసీల ఆత్మగౌరవ సభ సభకు బీసీలంతా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ప్రొద్దుటూరులో ఒకే సామాజిక వర్గానికి చెందిన వారి ఎమ్మెల్యేలుగా రాజ్యాధికారం పొందుతున్నారన్నారు ప్రొద్దుటూరు నియోజకవర్గంలో అత్యధిక శాతం జనాభా గల బీసీలు రాజ్యాధికారం కోసం పలుమార్లు గొంతెత్తినా ఏ రాజకీయ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని కేటాయించలేదన్నారు. అత్యధిక జనాభా గల బీసీల బస్సులు పరిష్కరించబడాలంటే తప్పనిసరిగా బీసీలకు రాజ్యాధికారం అవసరముందన్నారు. రాజకీయ పార్టీ బీసీల ఓట్లను దండుకునే ప్రయత్నం చేస్తున్నాయి తప్ప బీసీలకు వరగబెట్టిందేమీ లేదన్నారు ఏ పార్టీ అయినా చట్టసభలలో బీసీలకు అవకాశం ఇస్తేనే బీసీల పరిపాలన దక్షత తెలుస్తుందన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ప్రొద్దుటూరులో జరుగుతున్న సంఘటనల నేపథ్యంలో బీసీ లలో ఐక్యత పెరిగిందన్నారు ఈ క్రమంలో 23 బీసీ కుల సంఘాలు ఒకే తాటిపై రావడం అభినందనీయమన్నారు ప్రొద్దుటూరులో ఎందుకు బీసీలు ఎమ్మెల్యేగా కాకూడదన్న నినాదంతో బీసీ డిక్లరేషన్ ప్రకటించేందుకు బీసీల ఆత్మ గౌరవ సభ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా బీసీలకు ప్రాధాన్యత కల్పించి రాజ్యాధికారంలో భాగస్వామ్యులను చేయాల్సిన అవసరం ఉందన్నారు ఒకవేళ అలా జరగకపోతే బీసీలంతా సంఘటితమై తమ సత్తా చాటుతామని తెలిపారు ప్రొద్దుటూరులో ఎమ్మెల్యే కావాలని బీసీల చిరకాల వాంఛగా మిగిలిపోయింది అన్నారు బీసీల కు రక్షణ వారి ఆస్తులకు సంరక్షణ ఉండాలంటే అధికార బదలాయింపు జరగాల్సిందేనని స్పష్టం చేశారు ఆ దిశగా బీసీలంతా ఏకమై చుట్టుపక్కల జిల్లాల నుండి కాకుండా కడప జిల్లా వ్యాప్తంగా బీసీలంతా సంఘటితంగా కదలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు బొర్రా రామాంజనేయులు చెన్నా సరళా దేవి గొర్రె శ్రీనివాసులు మార్కండేయ బడబాగ్ని వెంకటరమణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## విహారయాత్రలో విషాదం..

**రంపచోడవరం :** విహారయాత్రకు వెల్లిన ముగ్గురు విద్యార్థులు మృత్యువాత పడ్డారు. ఈ విషాద సంఘటన అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఐ. పోలవరం గ్రామం సీతపల్లి వాగులో జరిగింది.. ఈ ఘటనతో గోకవరం మండలం రంపఎర్రంపాలెం గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. ఈ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఐదుగురు విద్యార్థులు ఆదివారం కావడంతో రంపచోడవరం విహారయాత్రకు వెళ్లారు. సీతపల్లి వాగులో సరదాగా దిగి స్నానం చేస్తుండగా వారిలో ముగ్గురు వాగు లోతుల్లోకి వెళ్లి ప్రమాదవశాత్తూ మునిగిపోయారు. మిగిలిన ఇద్దరూ బయట పడ్డారు. పదహారేళ్ల వీర వెంకట అర్జున్ , అండిబోయిన దేవి చరణ్ , లావేటి రామన్ లు గల్లంతు అయ్యారు. వెంటనే సమాచారం తెలుసుకున్న రంపచోడవరం పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాలు వెలికితీశారు.

# నరక రహదారి..







- నిద్రమత్తులో అధికార యంత్రాంగం
- ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు
- ఐటిడిఏ పిఓ స్పందించాలి

**చింతూరు, ఫిబ్రవరి 12(శ్రీచక్ర) :**

ఈ రహదారి నరకానికి రహదారి. ఈ దారి గుండా ప్రయాణించాలంటే వాహనదారులు హడలెత్తుతున్నారు. ఈ రహదారి గుండా ప్రయాణించేటప్పుడు వాహనదారులు కాస్త ఆదమరిస్తే ప్రమాదాలు కొనితెచ్చుకోవాల్సిన పరిస్థితి. చింతూరు మండలం పోతనపల్లి గ్రామం దాటిన తరువాత లక్కవరం జంక్షన్ వరకు వెళ్లే రహదారి గుంతల మయంగా మారి మృత్యు కుహరంలా తయారైంది. ఈ రహదారి గుండా నిత్యం వందల సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తూ ఉంటాయి. ఈ రహదారి పై ఉన్న గుంతల వద్ద వాహన డ్రైవర్లు కాస్త ఆదమరిచిన ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోవడం గాని, తీవ్రంగా గాయాలు పాలవడం గాని తధ్యం. ఈ రహదారి గుండా డివిజన్, మండల అధికారులు నిత్యం ప్రయాణిస్తున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఆర్ అండ్ బి శాఖ అధికారులు పత్తా లేకుండా పరారయ్యారని వాహనదారులు ఎద్దేవ చేస్తున్నారు. గత కొన్ని నెలలుగా ఈ రహదారి గుంతలమయంగా తయారైయింది. ఆర్ అండ్ బి శాఖ అధికారులు కొత్త రహదారి చేపట్టడం గాని లేదా గుంతలను మరమ్మతులు చేయించడం గాని చర్యలు చేపట్టకపోవడం పట్ల వాహనదారులు త్రీవంగా మండిపడుతున్నారు. చింతూరు ఐటిడిఏ పీవో సైతం ఈ రహదారి పై స్పందించకపోవడం పట్ల వాహనదారులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి గుండా రాత్రి సమయంలో ప్రయాణించాలంటే వాహనదారులు బెంబేలెత్తిపోతున్నారు. కొన్ని రోజుల క్రితం రాత్రి సమయంలో ఈ రహదారి గుండా ద్విచక్రం పై వస్తూ ప్రమాదానికి గురై ఓ యువకుడు ప్రాణాలు కోల్పోవడం జరిగింది. ఇదే కాకుండా ఈ గుంతలలో పలు వాహనాలు ప్రమాదాలకు గురై వాహనదారులు తీవ్రంగా గాయపడిన సంఘటనలు కోకొల్లలు. ఈ గుంతల వలన ప్రాణాలుపోతున్నా, ప్రమాదాలు జరిగి గాయాల పాలవుతున్నా సంబంధిత అధికారులలో చలనం లేకపోవడం విడ్డూరంగా ఉంది. సంబంధిత అధికారులు ఈ రహదారి గుండా ప్రయాణించినప్పుడు వారికి ప్రమాదం జరిగితే అప్పుడు మాత్రమే వాహనదారులు పడుతున్న ఇబ్బందులు ఆ అధికారులకు తెలిసోస్తుందని ప్రయాణికులు అంటున్నారు. ఆర్ అండ్ బి అధికారులకు ప్రమాదాలు జరగాలని కోరుకోవడం లేదని, కానీ ఈ గుంతల వలన వాహనదారులు పడుతున్న ఇబ్బందులు ఇప్పటికైనా గుర్తించి ఈ గుంతల బారి నుంచి తమను కాపాడాలని వాహనదారులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## నారా లోకేష్‌ను ఇచ్ఛాపురంలో మర్యాద పూర్వకంగా కలిసిన యాట్ల

- రామచంద్రపురం అసెంబ్లీ టిక్కెట్ ఇవ్వాలని కోరినట్లు వెల్లడి.



**రామచంద్రపురం, ఫిబ్రవరి 12(శ్రీచక్ర) :**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను రామచంద్రపురం నియోజకవర్గం మైనార్టీ బీసీ సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈమేరకు ఆదివారం శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురంలో జరిగిన శంఖారావం సభకు ముందుగా ఆయనను మర్యాధ పూర్వకంగా కలిసి తనక రానున్న ఎన్నికల్లో రామచంద్రపురం టిడిపి అసెంబ్లీ టిక్కెట్ ఇవ్వాలని కోరినట్లు యాట్ల నాగేశ్వరరావు మీడియాకు తెలిపారు. అనంతరం యాట్ల లోకేష్ తో మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గంలో 95,వేలకు పైగా బీసీ ఓట్లు ఉన్నాయని. అందులో మైనార్టీ బీసీ సంఘం ఓటు బ్యాంకు 49,వేలు వరకు ఉందని,మా సంఘం ఏక గ్రీవ తీర్మానం ఆమోదంతో మీ ముందుకు వచ్చానని, నియోజకవర్గం లో మిగిలిన సామాజిక వర్గాలు మద్దతు కూడా నాకు ఉన్నదని పైగా నేను స్తానికుడినైనందున ప్రస్తుతం ఇక్కడ నియోజకవర్గంలో లోకల్ నినాదం వినిపిస్తుందని మాది రాజకీయ కుటుంబం, నేను గత 12 సంవత్సరాలు నుండి పలం సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజా సమస్యలు పై పోరాటాలు మా సంఘం యొక్క సహకారంతో ఎన్నో కార్యకమాలు చేశామని. కావున మా నియోజకవర్గం లో ఉన్న ప్రజలకు సేవ చేసేందుకు రామచంద్రపురం నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల లో టీడీపీ తరుపున పోటీ చేసే అవకాశం నాకు కల్పించాలని కోరానని తెలిపారు. అనంతరం నాయొక్క ప్రొఫైల్ చూసి లోకేష్ సానుకూలంగా స్పందించారని యాట్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ఎం.పి కింజారపు రామ్మోహన నాయుడు, ఇచ్చాపురం ఎమ్మెల్యే బిందాల అశోక్ తదితరులు ఉన్నట్లు చెప్పారు.

## విద్యార్థులకు హ్యూమన్ రైట్స్ హక్కులపై అవగాహన కార్యక్రమం









**భీమవరం, ఫిబ్రవరి 12(శ్రీచక్ర) :**

భీమవరం రూరల్ మండలం, దిరుసుమర్రు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు హ్యూమన్ రైట్స్ ఏపీ చైర్మన్ పర్రిపాటి శ్రీను ఆధ్వర్యంలో విద్యార్థులకు హ్యూమన్ రైట్స్ హక్కులపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి నేషనల్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ రావూరి బాలరాజు ముఖ్యఅతిథిగా విచ్చేయగా గ్రామ సర్పంచ్ కోళ్ల బాలకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో భీమవరం మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి న్యూటన్, ఎంపీటీసీ శ్రీమతి నాగమణి, కోళ్ల బాలకృష్ణ, పర్రిపాటి శ్రీను ల సమక్షంలో వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ రావూరి బాలరాజు హ్యూమన్ రైట్స్ క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు ,విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీలంక, మారిషస్‌కూ యూపీఐ సేవల విస్తరణ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12(శ్రీచక్ర) :**

అంతర్జాతీయ ప్రయాణికుల సౌలభ్యం కోసం యూపీఐ సేవలను ప్రభుత్వం క్రమంగా విదేశాల్లోనూ ప్రారంభిస్తోంది. ఇటీవలే ఫ్రాన్స్‌లో మొదలైన వీటిని తాజాగా శ్రీలంక, మారిషస్‌కూ విస్తరించింది. ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటుచేసిన వర్చువల్ సమావేశంలో మారిషస్ ప్రధాని ప్రవింద్‌కుమార్ జగన్నాథ్, శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘేతో కలిసి ప్రధానమంత్రి మోదీ పాల్గొన్నారు. మారిషస్‌లో రూపే కార్డులను సైతం ప్రారంభించడం విశేషం. శ్రీలంక, మారిషస్ ప్రజలతో భారత్‌కున్న ప్రత్యేక సంబంధాల దృష్ట్యా ప్రారంభిస్తున్న యూపీఐ సేవలు చాలామందికి ప్రయోజనం చేకూరుస్తాయని ప్రధాని కార్యాలయంం ప్రకటనలో తెలిపింది. ఎలాంటి అడ్డంకులు లేని డిజిటల్ లావాదేవీలకు ఇది దోహదం చేస్తుందని పేర్కొంది. తద్వారా డిజిటల్ అనుసంధానం సైతం మెరుగవుతుందని చెప్పింది. ఇకపై భారత్ నుంచి శ్రీలంక, మారిషస్‌కు వెళ్లేవారు యూపీఐతో చెల్లింపులు చేయొచ్చు. మారిషస్ నుంచి భారత్‌కు వచ్చేవాళ్లూ ఈ సేవలను ఉపయోగించుకోవచ్చు. త్వరలో మారిషస్ బ్యాంకులు రూపే కార్డులనూ జారీ చేయొచ్చు. వాటిని ఆ దేశంతో పాటు భారత్‌లోనూ ఉపయోగించుకునే వెసులుబాటు ఉంటుంది.

## సింహం సింగిల్ గానే వస్తుంది





- ఎన్ని పార్టీలు ఏకమై పోటీ చేసినా విజయం మాత్రం ముఖ్యమంత్రి జగన్ దే
- రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

**భీమవరం, ఫిబ్రవరి 12(శ్రీచక్ర) :**

సింహం సింగిల్‌గానే వస్తుందని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సింహం లాంటివారని, ఎన్ని పార్టీలు కలిసి వచ్చినా ఏమి చేయలేరని, రాబోయే ఎన్నికలలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి మరోసారి అధికారంలోకి రావడం ఖాయం అని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ స్పష్టం చేశారు. భీమవరం మండలం కొవ్వాడ గ్రామానికి చెందిన క్షత్రియ యూత్ ఉద్దరాజు రాజేష్ వర్మ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం స్థానిక క్యాంపు కార్యాలయంలో వందలాదిమంది ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమక్షంలో వైసిపి పార్టీలో చేరారు. వీరందరికీ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ఆయన అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రజలందరి సహకారంతో మరోసారి ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించడం ఖాయమని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఒంటరిగా పోటీ చేసి ఓడించలేక అన్ని పార్టీలు కలిసి ఏకమై పోటీ చేయడానికి సిద్ధపడుతున్నాయని వ్యాఖ్యానించారు. ఒంటరిగా పోటీ చేస్తే తెలుగుదేశం, జనసేన పార్టీలు తమ కార్యాలయాలను మూసుకుని అద్దెకిచ్చే పరిస్థితి నెలకొంటుందని అన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల మాటలను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదని, 2019 ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నెరవేర్చారని, ఇవ్వని హామీలను కూడా ప్రజల సంక్షేమం కోసం అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల పేరుతో ప్రజలను దోచుకున్నారని, కాని ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత డి బి టి రూపంలో నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే సంక్షేమ నిధులను జమ చేయడం జరుగుతుందన్నారు. ప్రతినెల 1వ తారీకు తెల్లవారుజామునే వాలంటీర్లు ఇంటింటికి వచ్చి పెన్షన్లను అందిస్తున్నారని అన్నారు. ఒక ప్రక్క సంక్షేమం, మరో ప్రక్క అభివృద్ధి ని రెండు కళ్ళుగా చేసుకుని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన చేస్తున్నారని అన్నారు. ఆయన పరిపాలన పట్ల ఆకర్షితులవుతున్న ప్రతి ఒక్కరు కూడా వైసీపీ పార్టీలో చేరి ప్రజా సేవలో నిమగ్నం అవుతున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే కొవ్వాడ అన్నవరం గ్రామానికి చెందిన వందలాది మంది వైసీపీ పార్టీలో చేరారని, కచ్చితంగా రానున్న ఎన్నికల్లో మరోసారి ప్రజా ప్రభుత్వాన్ని స్థాపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర యువత నాయకులు గ్రంధి రవితేజ, ఉద్ధరాజు రాజేష్ వర్మ, ఉద్దరాజు అప్పలరాజు, కూనప రాజు దుర్గా రాజు, ముదునూరి శివ నాగరాజు, అల్లూరి వెంకట కృష్ణంరాజు, పి చల్లారావు, సుబ్రమణ్యం, కూనప రాజు వాసు రాజు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, కొల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అచ్చమ్మ తల్లి ఉత్సవాలకు పద్మభూషణ్ చిరంజీవికి ఆహ్వానం

**దెందులూరు, ఫిబ్రవరి 12(శ్రీచక్ర) :**




ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని ప్రసిద్ధిగాంచిన కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా సంతాన లక్ష్మిగా పేరుపొందిన దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామ దేవత శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి 67 వార్షికోత్సవ మహోత్సవాలను ఫిబ్రవరి 16వ తేదీ నుండి 24వ తేదీ వరకు అంగరంగ వైభవంగా కనుల పండుగగా నిర్వహించనున్న నేపథ్యంలో ఉత్సవాలకు రావాల్సిందిగా పద్మభూషణ్ మోగా స్టార్ చిరంజీవి ని గాలాయగూడెం ఉత్సవ కమిటీ హైదరాబాద్ వెళ్లి ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ లో గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి మహోత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. మెగాస్టార్ చిరంజీవికి పద్మ విభూషణ్ బిరుదు ఇచ్చిన సందర్భంగా గాలాయగూడెం అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి కమిటీ ఆయన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దిశెట్టి నాని, వేగుంటవెంకట కిషోర్, తోట నాని,డాక్టర్ కార్తిక్, రవీంద్ర జైపాల్, తీగల రమేష్, పూజారి అచ్యుత రామయ్య బాబు ఇతరులు ఆహ్వానించిన వారిలో ఉన్నారు.

## పోతునూరులో బిజెపి పల్లెకుపోదాం ప్రచారం

**దెందులూరు, ఫిబ్రవరి 12(శ్రీచక్ర) :**




విభజన ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే అది భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని ఆంధ్రప్రదేశ్ మరింత అభివృద్ధి చెందినందుకు ఏపీలోనూ భారతీయ జనతా పార్టీ బలంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని భారతీయ జనతా పార్టీ దెందులూరు నియోజకవర్గ ఇన్చార్జ్ గుమ్మడి వెంకట చైతన్య కృష్ణ అన్నారు. సోమవారం దెందులూరు మండలం పోతునూరు గ్రామం ఉండ్రాజవరం గ్రామాల్లో దెందులూరు మండల బిజెపి అధ్యక్షుడు మండూరి బుజ్జి గోపాల్ బిజెపి నేతలతో కలిసి పల్లెకు పోదాం అనే కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి భారతీయ జనతా పార్టీ మనకు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పథకా లపై గ్రామంలో ప్రచారం నిర్వహిస్తూ ఇంటింటికి భారతీయ జనతా పార్టీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు పింగుల రామ్మోహన్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు గుంపులు బాబురావు. మండల పార్టీ నాయకుడు చీకట్ల ప్రభు చౌదరి, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వేల్పూరి వాసుదేవరావు, కో కన్వీనర్ పిన్నిబోయిన రమేష్ పాల్గొన్నారు.

# ఫుడ్ పాయిజనింగ్‌కు గురైన గురుకుల పాఠశాల విద్యార్థులు కలకలం రేపిన ఘటన

- విరేచనాలు వాంతులతో పలువురు విద్యార్థులు
- 57 మంది విద్యార్థులకు అస్వస్థత 8 మందిని ఏరియా ఆస్పత్రికి తరలింపు
- అప్రమత్తమైన యంత్రాంగం అదుపులో పరిస్థితి
- ఆసుపత్రిలో విద్యార్థులకు పలువులు ప్రముఖులు పరామర్శ
- బయటనుండి తెచ్చుకున్న ఫుడ్ కారణంగానే అస్వస్థతకు కారణం
- అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆదివారపుపేటలో ఘటన

**రామచంద్రపురం, ఫిబ్రవరి12 (శ్రీచక్ర) :**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ద్రాక్షారామం ఆదివారపుపేటలో గల గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ అవడంతో పలువురు విద్యార్థులు విరేచనాలు, వాంతులతో పరిస్థితి కలకలం రేపింది. దీంతో విషయం తెలిసిన అధికార యంత్రాంగం అప్రమత్తం మవ్వడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.వివరాల్లోకి వెళితే రామచంద్రపురం మండలం ఆదివారపుపేటలో గురుకుల పాఠశాల ఉంది ఇక్కడున్న పలువురు విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో సోమవారం అసౌకర్యానికి గురయ్యారు. అఖస్మికంగా మరికొందరు వాంతులు, విరేచనాలుతో ఉక్కిరిబిక్కిరవ్వడంతో ఒక్కసారిగా కలకలం రేగి పరిస్థితి తెలిసిన రామచంద్రపురం తహసిల్దార్ ఎం .వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది, వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స అందించారు..వారిలో 8 మందికి విరేచనాలు ,వాంతులు అవడంతో రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అందరి పరిస్థితి మెరుగ్గానే ఉన్నట్లు వైద్యాధికారులు తెలిపారు. పరిస్థితిని డీఎం అండ్ హెచ్ ఓ పర్యవేక్షించారు.సుమారు 57 మంది విద్యార్థులకు అస్వస్థత కలగడం తో ఏరియా ఆసుపత్రి లో ఎనిమిది మంఈ విద్యార్థులు చికిత్స పొందుతున్నారు.అందరి పరిస్థితి మెరుగ్గానే ఉన్నట్లు వైద్యాధికారులు తెలపడంతోఅందరూ ఊపిరి పీల్చుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న వైద్య సేవలను పర్యవేక్షించిన జిల్లా వైద్యాధికారులు,రెవిన్యూ అధికారులుతోపాటు ఏరియా ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న విద్యార్థులను రామచంద్రపురం నియోజకవర్గ వైసిపీ ఇంచార్జి పిల్లి సూర్య ప్రకాష్,జనసేన ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, టీడీపీ ఇంచార్జి రెడ్డి సుబ్రహ్మణ్యం,నియోజకవర్గ మైనార్టీ బీసి సంఘ అధ్యక్షులు యాట్ల నాగేశ్వరరావు, పలువురు జనసేన, వైసీపీ, తెలుగుదేశం పార్టీల నాయకులు, కార్యకర్తలు ఏరియా ఆసుపత్రికి వెళ్ళి విద్యార్థులపరిస్థితి అడిగి తెలుసుకున్నారు.



## సార్వత్రిక ఎన్నికలకు సర్వసన్నద్ధం కావాలి..అందరూ గట్టిగా పనిచేయాలి

- సమస్య ఆత్మక పోలింగ్ కేంద్రాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలి
- ఎలాంటి ఘటనలకు తావులేకుండా ఎన్నికలు జరిగేలా ప్రణాళికా బద్ధంగా బందోబస్తు ఏర్పాటు చేయాలి
- నరసాపురం, పాలకొల్లు నియోజకవర్గ పోలీస్ అధికారులకు, సిబ్బందికి కార్యాచరణ ప్రణాళికపై దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్.పి- . అజిత వేజెండ్ల









**భీమవరం, ఫిబ్రవరి 12(శ్రీచక్ర) :**

:రానున్న సార్వత్రిక ఎన్నికలకు పోలీస్ అధికారులు, సిబ్బంది సర్వసన్నద్ధం కావాలని, ఎలాంటి ఘటనలకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్.పి అజిత వేజెండ్ల ఆదేశించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది కి శిక్షణా కార్యక్రమంలో భాగంగా సోమవారం నరసాపురం పట్టణం లోని వై . ఎన్ హాలులో నరసాపురం పాలకొల్లు అసెంబ్లీ నియోజకవర్గ పోలీస్ అధికారులు, సిబ్బందికి చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికపై జిల్లా ఎస్.పి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రిటికల్(క్లిష్టతర / సమస్యా త్మక) పోలింగ్ కేంద్రాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడ్డ వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. మద్యం, నగదు తో ఓటర్లను ప్రలోభ పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ట్రబుల్ మాంగర్లు, రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. గ్రామాల ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకుని సమస్యల గురించి ముందస్తు సమాచారం సేకరిస్తుండాలన్నారు. ఏదైనా సంఘటన జరిగినపుడు వెంటనే ఉన్నతాధికారులకు తెలియచేయాలన్నారు. కార్యక్రమంలో నరసాపురం డి.ఎస్.పి మనోహర్ చారి, సి.ఐ లు, ఎస్.ఐ లు, సెక్టార్ పోలీస్ ఆఫీసర్లు, స్పెషల్ బ్రాంచ్, ఎలక్షన్ సెల్ అధికారులు,మరియు లీగల్ అడివైసిర్ గోపాల కృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి

శ్రీహుండీ ఆదాయం రూ.63,98,749

- బంగారం 68గ్రా 800 మి గ్రాములు.వెండి 221 గ్రాములు
- ఆలయ సహాయ కమిషనర్ యర్రంశెట్టి భద్రాజీ









**భీమవరం, ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) :**

శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి 60వ జాతర మహోత్యవాలు సోమవారం 9 హుండీలను తెరచి లెక్కించగా 33 రోజులకు వచ్చిన ఆదాయం మొత్తం ఆదాయం రూ.63,98,749 (అక్షరాల అరవై మూడు లక్షల తొంబై ఎనిమిది వేల ఏడు వందల నలభై తొమ్మిది రూపాయలు) భక్తులు హుండీ ద్వారా, బంగారం 68గ్రా 800 మి గ్రాములు.వెండి 221 గ్రాములు వచ్చినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన హుండీలను రేపు అనగా 13 వ తేదీ ఉదయం తెరిచి లెక్కించనున్నారు. ఈ యొక్క లెక్కింపు ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి యర్రంశెట్టి భద్రాజీ ఆధ్వర్యంలో తనిఖీదారువారు వి. వెంకటేశ్వరరావు, ఈఓ కర్రీశ్రీనివాస్, ఈఓ ఎం అరుణ్ కుమార్,ధర్మకర్తల మండలి చైర్మన్ మానేపల్లి నాగేశ్వరరావు (నాగన్న బాబు) ధర్మకర్తలు ముత్యాల వెంకట రామారావు చెల్లంకి నాగ శేషగిరి(గిరి) నావూరి సుందరరావు రామాయణం సత్యనారాయణ గోపిశెట్టి విజయలక్ష్మి కోయ వెంకట లక్ష్మీ నీలాపు విజయ నాగలక్ష్మి బ్యాంకు సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బేతని కాలనీలో 60 మంది రోగులకు దోమతెరలు పంపిణీ




**ఒంగోలు టౌన్, ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) :**

బాపట్ల బేతనీ కాలనీలో ఉన్న లెప్రసి వ్యాధిగ్రస్తులకు మ్యాన్ కైండ్ ఫార్మా వారి ఆధ్వర్యంలో రాష్ట్ర లెప్రా సొసైటీ ద్వారా 60 మంది నిరుపేదలైన లెప్రోసి వ్యాధిగ్రస్తులకు దోమ తెరలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర లెప్ర సొసైటీ డైరెక్టర్ ఎం రాధిక ప్రాజెక్ట్ అసోసియేట్ ఏవి భాష డిఎన్ఎంఓ డాక్టర్ సాదిక్ సచివాలయం ఏ ఎన్ఎం భాగ్యలక్ష్మి వాలంటీర్ జాన్ కాలనీ ప్రెసిడెంట్ రాజారావు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయునికి మహా అవమానం- ఘోర అమానుషం

**ఎం ఆర్ పి ఎస్ నేత గడ్డం భాస్కర్**

**కొండేపి, ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) :**





కడప జిల్లా, పులివెందుల పాత బస్టాండ్ దగ్గర వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం పాదాల వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం పెట్టడం తీవ్ర అభ్యంతరకరం, అవమానకరమని మాదిగ రాజ్యాంగ పోరాట సమితి అధ్యక్షుడు గడ్డం భాస్కర్ మాదిగ ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తుంగలోతొక్కి రాజారెడ్డి రాజ్యాంగం అమలుచేస్తున్నారని చెప్పడానికి ఇంతకన్నా ఇంకేమి ఉదాహరణ కావాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సమాధానం చెప్పాలని గడ్డం భాస్కర్ మాదిగ డిమాండ్ చేశారు. రాజశేఖర్ రెడ్డి విగ్రహం పాదాలచెంత ఏర్పాటుచేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించి 24గంటల్లో మరొకచోట ఏర్పాటు చేయడంతో పాటు పాలాభిషేకంచేసి నిజాయితీని నిరూపించుకోవాలని , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ , జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తగినమూల్యం చెల్లించుకోక తప్పదని మాదిగ రాజ్యాంగ పోరాట సమితి అధ్యక్షుడు గడ్డం భాస్కర్ మాదిగ హెచ్చరించారు.

## విరిగిపడిన కొండచరియలు

**పిలిప్పీన్స్ :** కొండచరియలు విరిగిపడి 54 మంది మృతి చెందిన ఘటన పిలిప్పీన్స్ లో జరిగింది. పిలిప్పీన్స్ లోని డావో ప్రావిన్సు మాకో టౌన్ లో బంగారు గని సమీపంలో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ప్రమాద ఘటనలో 54 మంది మృతి చెందారు. మరో 32 మంది గాయపడ్డారు. కొండచరియలు విరిగిపడటంతో.. ఇళ్లు, వాహనాలు వాటికింద కూరుకుపోయాయి. గతవారంలో జరిగిన ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య రోజురోజుకూ పెరిగితోంది.ఘటనా ప్రాంతంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, శిథిలాలను తొలగించే కొద్దీ మృతదేహాల సంఖ్య పెరుగుతున్నట్లు డావో ప్రావిన్సు ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. 300 మంది సిబ్బందితో సహాయక చర్యలు చేపడుతున్నా.. భారీ వర్షాలు, బురద కారణంగా రెస్క్యూ పనులకు ఆటంకం కలుగుతోందని పేర్కొంది. మళ్లీ కొండ చరియలు విరిగిపడే అవకాశాలు ఉండటంతో.. సహాయక సిబ్బంది ఆచితూచి వ్యవహరించాల్సి వస్తుందని తెలిపింది. ఈ ప్రమాదంలో మరో 63 మంది ఆచూకీ ఇంతవరకూ తెలియలేదని, వారిలో ఎవరూ బతికే అవకాశాలు లేవని అధికారులు చెబుతున్నారు.

## కర్షకులకు కరెంటు కష్టం

- పొట్ట దశలో ఉన్న వరి పైరు
- సాగుకు తొమ్మిది గంటలు కరెంటు ఇచ్చి
- మెట్టప్రాంతపు రైతులను ఆదుకోండి

**మర్రిపాడు, ఫిబ్రవరి12 (శ్రీచక్ర) :**



ఆత్మకురు నియోజక వర్గంలోని మర్రిపాడు మండలంలో మెట్ట ప్రాంతపు రైతులకు గతంలో మాదిరిగానే తొమ్మిది గంటల కరెంటు ఇవ్వాలని రైతులు విద్యుత్ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ ప్రాంతంలో సుమారు 4000 ఎకరాలు పొలాలో పైర్లు సాగులో ఉన్నాయి అందులో సుమారు 1500 ఎకరాలు వరి పైరు సాగులో పొట్టదశలోఉంది వీరంతా బోర్ల మీదనే ఆధారపడి వరి సాగు చేసుకుంటున్నారు. గతంలో తొమ్మిది గంటలు యథేచ్ఛగా కరంట్ ఇచ్చేది ఇప్పుడు గత వారం రోజులుగా కేవలం ఏడుగంటలు మాత్రమే ఇస్తున్నారు ప్రస్తుతం వేసిన వరి పంట పొట్ట దశకు వచ్చింది అసలే వర్షాలు లేక నీరు అడుగంటుకు పోయి బోర్లలో నీరు రావటం లేదు దీనివల్ల రైతుకు కరెంట్ కష్టం మొదలైంది రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తపరుస్తున్నారు ఆత్మకురు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి జోక్యం చేసుకొని విద్యుత్ అధికారులతో మాట్లాడి తొమ్మిది గంటల కరంటు ఇచ్చే విదంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ని మెట్ట ప్రాంత మర్రిపాడు రైతులు విన్నవించుకుంటున్నారు.

## బీసీ భవనమును వెంటనే పునర్నిర్మాణం చేపట్టాలి

- కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన బిజెపి నేతలు

**ఫిబ్రవరి, ఫిబ్రవరి12 (శ్రీచక్ర) :**

నెల్లూరు నగరంలోని కొండాయపాలెం గేటు వద్ద నూతనంగా నిర్మిస్తున్న బీసీ భవన్ నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయినది 2020 సంవత్సరంలో ప్రభుత్వం రూ 5.4 కోట్లు తో బీసీ భవనం నిర్మాణం కోసం కేటాయించింది. అయితే ఈ భవనం నిర్మాణానికి పనులు వేగవంతం చేసి భవన నిర్మాణం పూర్తి చేయాలని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహా కన్స్ట్రక్షన్ కంపెనీకి పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ అప్పచెప్పారు. సదరు కంపెనీకి ఇప్పటి వరకు జరిగిన పనికి నిమిత్తం 84,78,247 /-లు కాంట్రాక్టర్ కు చెల్లించారు. చెల్లించిన తర్వాత నుండి సదరు కాంట్రాక్టర్ ఈ భవన నిర్మాణాన్ని పూర్తిగా ఆపివేయడం జరిగినది అని తెలిపారు. ఇప్పటికీ మూడు సంవత్సరాలు పూర్తయిన భవన నిర్మాణానికి పట్టించుకునే వారే లేరు అని అన్నారు. ఈ భవన నిర్మాణ కార్యక్రమం అర్ధాంతరంగా ఆగిపోవడం వెనుక విచారణ జరిపించి బీసీ భవన నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని సోమవారం నాడు స్పందన కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షులు యకసిరి ఫణి రాజు ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. బీసీ భవన నిర్మాణం ప్రారంభించని ఎడల బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో రాబోయే రోజులలో ఉద్యమం చేపడతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు గిరి కుమార్ గౌడ్ , తిరుపతి ఇంచార్జ్ కోసూరు సుధీర్, ప్రధాన కార్యదర్శి లింగాల రామకృష్ణ, గుంజి కృష్ణ, మారం కృష్ణ, తిరువీధి నారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు



# కాపు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు

**చీరాల, ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) :**

జనసేన పార్టీ నేత రావూరి బాలాజీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కాపు సేవా ట్రస్ట్ సామాజిక సేవలు ప్రశంసనీయమని నేటి యువతకు స్ఫూర్తిదాయకమని చీరాల చుట్టు ప్రక్కల ప్రాంత ప్రజలు అభినందిస్తున్నారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు రావూరి బాలాజీ మాట్లాడుతూ...స్వర్గీయ రావూరి వెంకటసుబ్బయ్య,మీనాక్షమ్మల జ్ఞాపకార్థం చీరాల కాపు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీమతి డొక్కా సీతమ్మ,పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో కార్తీక పౌర్ణమి నాటి నుంచి ఇప్పటివరకు 11వ వారం నిరంతరం నిర్వహిస్తున్న అల్పాహారం మరియు అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం చీరాల మండలం తోటవారిపాలెం గ్రామంలో ని వీవర్స్ కాలనీ నందు సుమారు 250 నుంచి 300 మందికి ట్రస్ట్ వ్యవస్థాపకులు రావూరి వెంకటేశ్వర్లు,కోటేశ్వరమ్మ నిర్వహణలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసైనికులు సమిష్టి కృషితో పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారని అన్నారు.పేద ప్రజలకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం విజయవంతమైనది అని అన్నారు.అనంతరం కాపు సేవా ట్రస్ట్ సేవలను ప్రశంసిస్తూ నిర్వాహకులను జనసైనికులను పేద ప్రజలు అభినందించారు ఈ కార్యక్రమంలో రంగినేని అనిల్ కుమార్,జనసేన నాయకురాలు కారంపూడి పద్మిని, బి ఉషారాణి,బిట్ర సురేష్,గెత్తా వెంకటేశ్వరమ్మ,పఠాన్ బాషా,గంజి మల్లేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.




## ప్రకాశం బాలోత్సవం ప్రథమ పిల్లల పండుగ పోటీలలో ప్రతిభ చాటిన మాంటిసోరి విద్యార్థులు



**ఒంగోలు టౌన్, ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) :**

ప్రకాశం బాలోత్సవం ప్రథమ పిల్లల పండుగ సందర్భంగా నిర్వహించిన పలు పోటీలలో పద్నాలుగు విభాగాలలో మాంటిస్సోరి స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు బహుమతులు సాధించారు. సబ్ జూనియర్స్ ఫ్యాన్సీ డ్రెస్ పోటీలో రెండవ తరగతి చదువుతున్న స్పందన ద్వితీయ బహుమతి, ఇంగ్లీష్ రైమ్స్ పోటీలో మూడవ తరగతి చదువుతున్న రోహన్ రాజ్ ద్వితీయ బహుమతి, కార్టూన్ పోటీలో 8వ తరగతి చదువుతున్న చందన ప్రథమ బహుమతి, ఉర్దూ వ్యాసరచన పోటీలో 8వ తరగతి చదువుతున్న రబియా ద్వితీయ బహుమతి, 9వ తరగతి చదువుతున్న మలిహా ఫాతిమా తృతీయ బహుమతి, జూనియర్స్ విభాగంలో ఉర్దూ వృకృత్వ పోటీలో ఆరో తరగతి చదువుతున్న వాఫిక భాను ప్రథమ బహుమతి, సీనియర్స్ విభాగంలో ఉర్దూ వృకృత్వ పోటీలో 8వ తరగతి చదువుతున్న షీఫా ప్రథమ బహుమతి, స్పెల్ బి పోటీలో ఏడవ తరగతి చదువుతున్న విహారి ద్వితీయ బహుమతి, మట్టి బొమ్మలు తయారుచేయు పోటీలో 9వ తరగతి చదువుతున్న భద్ర మరియు భాస్కర్ ప్రథమ బహుమతి, ఆంగ్ల వృకృత్వ పోటీలో 9వ తరగతి చదువుతున్న హాసిని ద్వితీయ బహుమతి, సాంప్రదాయ నృత్యం పోటీలో 8వ తరగతి చదువుతున్న ధవళాక్షి ప్రథమ బహుమతి, లఘు నాటికను ప్రదర్శించిన సాహితీ,తేజ, జాహ్నవి, సృజిత, స్లోక, సిరి అక్షిత తృతీయ బహుమతి సాధించారు. విజేతలను పాఠశాల కరస్పాండెంట్ శబరినాద్, ప్రిన్సిపాల్ నూరుద్దీన్ మరియు వైస్ ప్రిన్సిపాల్ నరేష్ బాబు అభినందించారు.

## డిగ్రీ సెమిస్టర్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బిబిహెచ్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు

- కళాశాల ప్రిన్సిపాల్ జి ఆదిలక్ష్మి




**చీరాల, ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) :**

ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం వారు 12వ తేదీన ప్రకటించినటువంటి డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాలలో వేటపాలెం బండ్ల పాపయ్య హిందూ డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.ఈ సందర్భంగా సోమవారం బండ్ల బాపయ్య హిందూ డిగ్రీ కాలేజీలో జరిగినటువంటి అభినందన సభలో కళాశాల ప్రిన్సిపల్ జి ఆదిలక్ష్మి మాట్లాడుతూ...ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం వారు ప్రకటించిన డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాలలో మా కాలేజీ విద్యార్థినీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు మాకు,మా కళాశాలకు,విద్యార్థినీ విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు.అనంతరం కళాశాలలో జరిగినటువంటి అభినంద సభలో విద్యార్థిని విద్యార్థులను కాలేజీ సిబ్బంది అభినందించారు.అంతేగాక ముందు ముందు విద్యార్థిని విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతమైన స్థానాలకు వెళ్లాలని కోరారు.ఈ ఫలితాలలో బికామ్ హనర్స్ నందు డి సాయి రిషిత,జి సుమంత్,జి వెంకట్,ఏ అలేఖ్య, బిఏ హానర్స్ నందు ఎమ్ తనుష్, జి లతామాధురి,బిఎస్సి హానర్స్ నందు డి సుమన్,జి కుమార్ లను కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎం హేమసుందర్ రావ్,డీజే సంజీవ్,జి హరీషా,ఆర్ రాధాకృష్ణ,టి సుబ్బారావు,ఎం వంశీ మరియు ఇతర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తమిళనాడు అసెంబ్లీలో అరుదైన ఘటన

**తమిళనాడు, ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) :**

తమిళనాడు సర్కార్ కు ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్ రవి షాక్ ఇచ్చారు. స్టాలిన్ ప్రభుత్వానికి గవర్నర్ కు మధ్య ఉన్న విభేదాలు మరోసారి బయటపడ్డాయి. సోమవారం తమిళనాడు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించేందుకు గవర్నర్ ఆర్.ఎన్ రవి అసెంబ్లీకి వచ్చారు. గవర్నర్ ప్రసంగం ప్రారంభించిన కొద్ది నిమిషాలకే తన ప్రసంగాన్ని ముగించారు.ఆయన ప్రసంగం ప్రారంభంలో సీఎం స్టాలిన్, స్పీకర్, ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం తాను ప్రసంగం చదవడం లేదని చెప్పి ముగించారు. ప్రసంగంలోని అంశాలు సరిగా లేవన్నారు. ప్రసంగం ప్రారంభించే ముందు, పూర్తయిన తర్వాత జాతీయ గీతం ఆలపించాలని తాను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశానని గవర్నర్ ఆర్.ఎన్ రవి అన్నారు. కానీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అందుకే తాను ప్రసంగం చదవ లేదని గవర్నర్ తేల్చి చెప్పారు.ప్రసంగంలోని చాలా అంశాలపై తనకు అభ్యంతరాలున్నాయని గవర్నర్ ఆర్.ఎన్ రవి తేల్చి చెప్పారు. అసలు నిజాలు, క్షేత్రస్థాయి పరిస్థితులకు ప్రసంగంలోని అంశాలు ప్రతిబింబించడం లేదన్నారు. ఇటీవల కేరళ రాష్ట్రంలోనూ ఇలాంటి ఘటన జరిగింది.

## చీరాలలో తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమ్మేళనం

- బాపట్ల జిల్లా టిడిపి అధికార ప్రతినిధి గుద్దంటి చంద్రమౌళి




**చీరాల, ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) :**

చీరాల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు బాపట్ల జిల్లా అధికార ప్రతినిధి మాజీ జెడ్పిటిసి గుద్దంటి చంద్రమౌళి అధ్యక్షతన చీరాల గోలి సధానందరావు కళ్యాణమండపములో శంఖారావం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ... ఇటీవల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజారాపు అచ్చెన్నాయుడు ని కలిసి చీరాల టిడిపి ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు చేయటం జరిగింది అని అన్నారు. చీరాల నియోజకవర్గంలో బిసి లు ఎక్కువగా ఉండటం వలన సీనియర్ ఆయిన నన్ను మీరు చీరాల లో పోటీ చెయ్యమన్నారు అని అన్నారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నేను పార్టీ ని విడిచి పోకుండా ఉన్నాను అని తెలియజేసారు.తెలుగుదేశం పార్టీ అధిష్టానం నామీద నమ్మకంతో చీరాల లో చేనేత కార్మికులు అండతో మరియు కుల,మత, బేధాలు లేకుండా బడుగు బలహీన వర్గాలందరిని కలుపుకొని తెలుగుదేశం పార్టీ కి గెలుపు దిశగా కృషి చేయాలని పార్టీ అధిష్టానం పిలుపునిచ్చారు.అని అన్నారు.ఈ కార్యక్రమంలో పోతుల వెంకటేశ్వర్లు,అందే ఉమామహేశ్వరరావు,కర్ణ శ్రీనివాసరావు,సయ్యద్ ముంతారహర్,సూరగాని బాలశంకర్,అవ్వారు సాంబయ్య, పఠాన్ గౌస్,వంశీ కృష్ణ,గుత్తికొండ కిషోర్ మరియు మహిళా నాయకులు నందం లావణ్య,కర్పూరపు,నాగదుర్గ తెలుగుదేశం పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ నియామక పరీక్షల వయోపరిమితి పెంపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) :**

ఉద్యోగ నియామక పరీక్షల వయోపరిమితి పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా దీనికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసింది.46 ఏళ్ల వరకు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే విధంగా వయో పరిమితి సడలింపుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా.. వయోపరిమితిని 46 ఏళ్లకు పెంచి త్వరలోనే టీఎస్‌పీఎస్సీ గ్రూప్-1 నిర్వహిస్తామని శాసనసభలో ప్రకటించారు. కొన్ని నిబంధనల కారణంగా టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన ఆలస్యమైందని.. త్వరలోనే గ్రూప్-1 నోటిఫికేషన్‌ను విడుదల చేస్తామని ఆయన ప్రకటించారు. ఈ క్రమంలో తాజాగా వయో పరిమితి 46 ఏళ్లకు పెంచాలని తీసుకున్న నిర్ణయంతో జీవో విడుదల చేశారు. టీఎస్‌పీఎస్సీ గ్రూపు-1 పోస్టుల భర్తీ కోసం మళ్లీ నోటిఫికేషన్ జారీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను టీఎస్‌పీఎస్సీ ఇప్పటికే పూర్తి చేయగా.. సుప్రీంకోర్టులో కేసు కొంత వరకు అడ్డంకిగా మారింది. దీంతో తాజాగా ఆ కేసును ప్రభుత్వం ఉపసంహరించుకునేందుకు సిద్ధమవ్వడంతో.. గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదలకు లైన్ క్లియరైంది.

## బిఆర్ అంబేద్కర్ విగ్రహంపై రాజకీయ నాయకుల విగ్రహం పెట్టడం సరికాదు

- దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని



**చీరాల, ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) :**

భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహంపై మాజీ ముఖ్యమంత్రి విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలానీ అన్నారు.సోమవారం చీరాల తహసీల్దార్ కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహంపై ఒక రాజకీయ నాయకుడు విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై తీవ్రంగా ఖండిస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ జిలానీ మాట్లాడుతూ ప్రపంచ మేధావులలో ఒకరైన బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం పై రాజకీయ నాయకుల విగ్రహాలను ఏర్పాటు చేయడం సరి కాదని ఆ ప్రయత్నముకు ఓడిగట్టిన వారిని ప్రభుత్వం తీవ్రంగా శిక్షించాలని అన్నారు. తక్షణమే రాజకీయ నాయకుల విగ్రహాన్ని తొలగించి ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిని ప్రభుత్వమే చట్టపరంగా కఠినంగా శిక్షించాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షేక్ నజీర్, షేక్ నబీ, షేక్ సుభాని, షేక్ అబ్దుల్ ఖాదర్, షేక్ ఇబ్రహీం, యోహాను తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు మద్దతు తెలిపిన జనసేన నాయకురాలు కారంపూడి పద్మిని

**చీరాల, ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) :**



చీరాల కోర్టు ప్రాంగణంలోని న్యాయవాదులు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరవ రమేష్ ఆధ్వర్యంలో సోమవారం ఏపీ భూహక్కుల చట్టాన్ని రద్దు చేయాలని దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ...జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక చట్టం యాక్ట్ 27/23 ఏపీ భూహక్కుల చట్టం 2022 ను రద్దు చేయాలని,భూములపై యాజమాన్య హక్కులను నిర్వీర్యం చేస్తూ వైసిపి ప్రభుత్వం తెచ్చిన జీవోను రద్దు చేయాలంటూ డిమాండ్ చేశారు. అనంతరం బార్ అసోసియేషన్ వారు చేస్తున్న దీక్షకు మద్దతుగా జనసేన పార్టీ వీర మహిళ జిల్లా నాయకురాలు కారంపూడి పద్మిని వారికి మద్దతు ప్రకటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సుభాని, తరణి గోపాల కృష్ణ,వీర మహిళలు భాగ్యలక్ష్మి,జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కి గ్యారెంటీ ఇంటింటికి ప్రచార కార్యక్రమం

**గూడూరు, ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) :**

గూడూరు పట్టణం 5వ వార్డు నవాజ్ కట్ట నందు స్థానిక నాయకులు వాటంబేటీ శివకుమార్,చెవూరు మధు,సయ్యద్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆరాచక పాలన గురించి వివరించి,నవరత్నాల పేరుతో అందరిని మోసం చేసిందని తెలుపుతూ...రాష్ట్రం మరల తిరిగి అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలని,రేపు చంద్రబాబు అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తున్న మాజీ శాసన సభ్యులు %ర% నియోజకవర్గ ఇంచార్జ్ పాశిం సునీల్ కుమార్ సతీమణి సంధ్యా రాణి ఈ కార్యక్రమంలో నాయకులు పట్టణం అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు,అలీ హుస్సేన్,అమరయ్య నాయుడు,మహిళలు మట్టం శ్రావణి రెడ్డి,గుండాల బారతి,కోడిపర్తి కల్పన,నూర్జహన్,సుధ, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రాఘవాపురంలో బీజేపీ పల్లెకు పోదాం కార్యక్రమం



**కోట, ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) :**

కోట మండలంలో బీజేపీ ఆధ్వర్యంలో పల్లెకు పోదాం అనే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా సోమవారం పల్లికుపోవడం భారతీయ జనతా పార్టీ కోట మండలంలో ని గోవా పురం గ్రామం నందు బూత్ నంబర్ 182 నందు ప్రచారం చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా ప్రధానమంత్రి అమలు చేసినటువంటి అభివృద్ధిని ప్రజలందరికీ తెలియజేయడం జరిగిందని బిజెపి నాయకులు ఎస్. అంబరీష్ అన్నారు. అదేవిధంగా ఇంటింటికి తిరుగుతూ బీజేపీ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజానీకానికి వివరిస్తూ, కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్. అంబరీష్,ఎల్ వెంకటేశ్వర్లు ఎమ్.దామోదరం,ఎస్. అల్లయ్య,ఎమ్.నరేష్ డి. అంకయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మిడ్డే మీల్స్‌లో లోపాలు లేకుండా జాగ్రత్తలు పాటించాలి

**కోట మండల విద్యాశాఖ అధికారి దారా.మస్తానయ్య**



**కోట, ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) :**

పాఠశాలల్లో విద్యార్థులకు అందజేస్తున్న మిడ్ డే మీల్స్ నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని మండల విద్యాశాఖ అధికారి ధారా మస్తానయ్య అన్నారు. ఈ సందర్భంగా సోమవారం కోట మండలంలోని వంజివాక మెయిన్,హెచ్ డబ్ల్యు మండల ప్రజా పరిషత్ స్కూల్ లో ఎంఈఓ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.అనంతరం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఎలా చదువుతున్నారనే విషయాలపై ఆరా తీశారు. అనంతరం మధ్యాహ్నం మిడ్డే మీల్స్ నిర్వహణ సక్రమంగా ఉందా లేదా అనే కోణంలో పరిశీలించారు. అంతేకాకుండా మిడ్డే మీల్స్ నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా ప్రధానోపాధ్యాయులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారికి తెలిపారు.అనంతరం పాఠశాలలోని పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు,జి పద్మమ్మ, ఉపాధ్యాయులు ఉన్నారు.

## బాబు షూటి భవిష్యత్ గ్యారెంటీ చిట్టమూరు మండలం ప్రజల మధ్యలోనే మండల అధ్యక్షుడు కిషోర్ నాయుడు

**చిట్టమూరు ప్రతినిధి, ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) :**



తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం లో గత కొన్ని రోజుల గా బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమం చిట్టమూరు మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో చిట్టమూరు మండల పరిధిలో ఉన్న అన్ని పంచాయితీ లో నిర్వీర్యంగా కొనసాగే క్రమంలో. ప్రతి గ్రామం లో ప్రతి వీధి వీధి ఇల్లు ఇల్లు పరిశీలిస్తూ ప్రజల కష్టాలని కన్నీటి చుక్కల్ని గమనిస్తూ తెలుసుకుంటూ ప్రజల మధ్యనే తిరుగుతూ తెలుగుదేశం పార్టీ అధిష్టానం నిర్ణయించిన సూపర్ సిక్స్ పథకాలని ప్రతి ఒక్కరికి వివరిస్తూ కరపత్రాలను పంచుతూ.ప్రజలందరికీ భరోసాను కల్పిస్తూ ఈ రోజు ఆరూరు పంచాయతీ పరిధిలో కొనసాగింది.ఈ కార్యక్రమంలో కిషోర్ నాయుడు మాట్లాడుతూ ఇప్పుడున్న అరాచకాపాల కొనసాగుతుంది అని ప్రజలే ఓటుతో ఈ వైసిపి ప్రభుత్వానికి బుద్ధిచెబుతారు అని.ఈ రోజు ప్రజలు క్షేమం కోరి, ప్రజ రక్షణ కొరకే మేము ప్రతి గ్రామంలో తిరుగుతున్నామని ఈ గ్రామంలో ఉన్న ప్రజల కష్టాలను చూస్తుంటే ప్రజల అందరినీ బందీకారాల్లో బంధించినట్టు ఉందని ఇలాంటి పాలన ఇప్పటివరకు చూడబోముఅని ప్రజల స్పందన చూస్తుంటే రాబోయే ఎన్నికల్లో ఈ వైసిపి పాలనిని గద్దె దించి.తిరుగులేని విజయంతో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని గెలిపించే ఆలోచనలో ఉన్నారు అని. రాష్ట్రంలో ప్రజలందరికీ సూపర్ సిక్స్ తో పాటు ఎన్నో పథకాలు అమలుచేసి ప్రజలకి అండగా నిలిచి బందీ కారంలో ఉన్న ప్రజలందరినీ విడిపించి స్వేచ్ఛ గా బ్రతికే అవకాశాన్ని కల్పిస్తామని పాశిం సునీల్ కుమార్ నీ ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపించడం మన అందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. అనంతరం ఆరూరు టిడిపి పంచాయతీ అధ్యక్షుడు ముత్తురాజ్ ఆధ్వర్యంలో 150 మంది నాయుకులకి భోజనాలు ఏర్పాటు చేశారు ఆరూరు గ్రామ సర్పంచ్ చంగమ్మ ,ఏడుకొండలు,ఉదయ్,దేవుడు,గిల్లయ ఆధ్వర్యంలో టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు కిషోర్ నాయుడినీ పార్టీ నాయకులు అందరిని ఘన స్వాగతం పలికి కూల్ డ్రింక్స్ స్నాక్స్ అందించారు కిషోర్ నాయుడికి, మారంరెడ్డి జనార్ధన్ రెడ్డికి, గిరి,నాయుడికి, శివారెడ్డికి ,స్యాలువ కప్పి పూలమాలలతో సన్మాన సత్కారాలను అందించారు ఈ కార్యక్రమంలో టిడిపి చిట్టమూరు మండల నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు

## నిరాశ్రయులు నడుమ పుట్టినరోజు వేడుకలు



**గూడూరు, ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) :**

గూడూరు ప్రింట్ మీడియా అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి భవాని శంకర్ జన్మదిన వేడుకలు గూడూరులోని నిరాశ్రయుల కేంద్రంలో ఘనంగా జరిగాయి.అసోసియేషన్ ప్రతినిధుల సమక్షంలో కేక్ కట్ చేశారు.అనంతరం మై ఫ్రెండ్స్ అసోసియేషన్ అద్వర్యంలో నడుస్తున్ని నిరాశ్రయుల కేంద్రంలో పేదలకు అన్నదాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు జమాలుల్లా,బాలక్రిష్ణ,సురేష్,శ్రీనివాసులు,కిషోర్,ఉడతా శరత్ యాదవ్,నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు లో సిద్ధం!.. సంసిద్ధం! ఫ్లెక్సీలు ఏర్పాటు

**గూడూరు రూరల్, ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) :**

వైసీపీ తరుపున వైసీపీ ఇంచార్జి మేరీగా మురళీధర్ సిద్ధం ఫ్లెక్సీ ఏర్పాటు సిద్ధం ఫ్లెక్సీ ధీటుగా టిడిపి ఇంచార్జి పాశం సునీల్ కుమార్ సంసిద్ధం ఫ్లెక్సీ ఏర్పాటు గూడూరు లో మొదలైన ఎన్నికల వేడి గ్రామాల్లో వైసీపీ, టిడిపి ప్రచారాలు గూడూరు పట్టణంలో హోరెత్తిస్తున్నారు టిడిపి ప్రచారం గూడూరు రూరల్ మండలం గ్రామాల్లో వైసీపీ ప్రచారం జోరు జోరుగా టిడిపి, వైసీపీ ఇంచార్జి లు ప్రచారం ఎన్నికలు రెండు నెలలు ఉన్న ఇంక ఎన్నికల నోటిఫికేషన్ రాకున్నా గూడూరు నియోజకవర్గంలో ఎన్నికల వాతావరణం అప్పుడే మొదలయింది. టిడిపి, వైసీపీ అభ్యర్థులం మేమే అంటూ పాశం సునీల్ కుమార్, మేరీగా మురళీధర్ లు పోటపోటీగా ప్రచారాలు చేపట్టి హోరె త్తిస్తున్నారు. ఈ నేపథ్యంలో గూడూరు ఆర్టీసీ సాయి బాబా గుడి సమీపంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున గూడూరు నియోజక వర్గ సమన్వయ కర్త మేరిగా మురళీధర్ సిద్ధం ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు సిద్ధం ఫ్లెక్సీకి ధీటుగా తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పాశం సునీల్ కుమార్ సంసిద్ధం ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఈ రెండు ఫ్లెక్సీ లు చుసిన అభిమానులు ఎన్నికలు సమరం మొదలయింది అంటూ సైటైర్లు వేస్తున్నారు. గూడూరు నియోజకవర్గంలో ఎన్నికల వేడి మొదలైంది అంటూ గుసగుసలు ఆడుతున్నారు. ఈ నేపథ్యంలో గత కొద్దీ రోజులు గాఅధికార వైఎస్ఆర్ లికాంగ్రెస్ పార్టీ తరుపున గూడూరు నియోజక వర్గ సమన్వయ కర్త మేరిగా మురళీధర్ రావు గూడూరు నియోజవర్గం లో పర్యటిస్తూనాయకులను,కార్యకర్తలను ఎన్నికలకు సిద్ధం చేస్తున్నారు. గూడూరు రూరల్ గ్రామాల్లో పర్యటిస్తూ ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు అలాగే ప్రస్తుత ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ,జన సేన మద్దతుతో గూడూరు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పాశిం సునీల్ కుమార్ కుమార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజక వర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు.సునీల్ కుమార్ సతీమణి పాశిం సంధ్యారాణి కూడా మరో పక్క తెలుగుదేశం తరుపున తన భర్త సునీల్ కుమార్ గెలుపు కోసం కార్యకర్తలతో కలిసి గ్రామాల్లో ప్రచారం చేస్తున్నారు. సునీల్ కుమార్ ఒక్క అడుగు ముందుకు వేసి లోకల్ సునీల్ నాన్ లోకల్ కు సపోర్ట్ చేయద్దు. నేను ఎప్పుడు అందుబాటులో ఉంటాను అని ప్రజలకు తెలియజేస్తూ ఎన్నికల ప్రచారం సాగిస్తున్నారు.




## గూడూరు రూరల్ మండలం లో విస్తృత పర్యటన చేసిన గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీ

**గూడూరు రూరల్, ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) :**



పలు గ్రామాల్లో ఉన్న నాయకులను కార్యకర్తలను మర్యాద పూర్వకంగా కలిసి రాబోయే ఎన్నికలకు సిద్ధం చేసిన గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ రూరల్ మండలం లోని మేనకూరు, అయ్యవారి పాలెం,కాంద్ర, వెందోడు గ్రామాల్లో పర్యటించి ఎన్నికల ప్రణాళికలను నాయకులతో చర్చించిన మేరిగ మురళీధర్.

## రహదారిపై వెళ్లే ప్రజల దాహార్తి ని తీర్చడం సంతోషదాయకం

**శ్రీ కోటమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ నల్లపురెడ్డి జగన్మోహన్ రెడ్డి వెల్లడి**

**కోట, ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) :**




కోట పట్టణంలోని శ్యామసుందరిపురం గ్రామానికి చెందిన గూడపాకల.సుబ్బారావు తల్లి గూడపాకల.రామమ్మ జ్ఞాపకార్థం ఆమె వర్ధంతి సందర్భంగా గత ఆరు సంవత్సరాలుగా వేసవికాలం దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రతి ఏడాది శ్యామసుందరిపురం ఎదురుగా రహదారిపై వెళ్లేవారికి దాహార్తి తీర్చేందుకు జిఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ కోటమ్మ తల్లి దేవస్థానం ఆలయ ధర్మకర్త నల్లపురెడ్డి.జగన్మోహన్ రెడ్డి విచ్చేసి చలివేంద్రం ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారిపై వెళ్లే వారి దాహార్తి తీర్చేందుకు స్వర్గీయ గూడపాకల.రామమ్మ పేరు మీద ఆమె కుమారుడు గూడపాకల.సుబ్బారావు చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షనీయన్నారు. ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు వాకా.విజయభాస్కర్ రెడ్డి, కార్తికేయన్ మినరల్స్ అధినేత రాయపు. సుబ్రహ్మణ్యం.కోట యువ నాయకులు మీజూరు చంద్ర,జీఎస్ఆర్ యూత్ పాల్గొన్నారు.

## పద్మవిభూషణ్ డాక్టర్ చిరంజీవే స్ఫూర్తి

**గూడూరు రూరల్, ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) :**



దేశంలోనే సినీ అభిమానులను సేవా రంగం వైపు మళ్లించిన ఏకైక సినిమా కథానాయకుడు పద్మభూషణ్ డాక్టర్ చిరంజీవని, ఆయన్ను ఆదర్శంగా తీసుకుని మేమంతా సేవా రంగంలో కొనసాగుతున్నామని అఖిల భారత చిరంజీవిన యువత నాయకులు,ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు తెలిపారు.దేశంలోనే రెండవ అత్యున్నత పురస్కారం పద్మ విభూషణ్ పొందిన చిరంజీవిని హైదరాబాద్ లోని సీసీటీలో కలిసి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గం నుంచి అత్యధికంగా బ్లడ్ క్యాంప్స్ నిర్వహించి రికార్డ్ స్థాయిలో రక్తదానం చేసే విధంగా అభిమానులను, రక్తదాతలను ప్రోత్సహించిన తీగల చంద్రశేఖర్ రావుని చిరంజీవి ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తు లో అంకితభావంతో బ్లడ్ క్యాంప్స్ నిర్వహించే ప్రతి అభిమానిని నేరుగా చిరంజీవిని కలిసేలా ఎర్పాటు చేస్తున్నట్టు ఆయన సన్నిహిత వర్గాలు వెల్లడించాయి.

# హాకీ ఛాంపియన్ కడప బాలుర జట్టు

- కర్నూలుకు నాలుగవ స్థానం
- ముగిసిన రాష్ట్రస్థాయి హాకీ ఛాంపియన్ షిప్

**కర్నూలు, ఫిబ్రవరి 12 (స్పోర్ట్స్ శ్రీచక్ర) :**

సోమవారం స్థానిక స్పోర్ట్స్ అథారిటీ అవుట్డోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి హాకీ పోటీలు ఫైనల్లో కడప జట్టు 2-1 గోల్స్ తో అనకాపల్లి జిల్లాపై నెగ్గి ఛాంపియన్షిప్ సాధించింది కాగా రన్నర్ గా అనకాపల్లి నిలిచింది. పశ్చిమగోదావరికి మూడవ స్థానం కర్నూలుకు నాలుగో స్థానం దక్కింది. ప్రముఖ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ బి. శంకర్ శర్మ, ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు బి. రామాంజనేయులు కలిసి విజేతలకు ట్రోఫీలు పతకాలు, ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు. డాక్టర్ బి శంకర్ శర్మ మాట్లాడుతూ ఓటమితోనే గెలుపు సాధ్యమవుతుందన్నారు. క్షణికావేశంతో ఈ మధ్యకాలంలో చిన్న పిల్లలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్రీడాకారులు శరీర సౌష్టం ఆరోగ్యంతో పాటు అటువంటి క్షణికావేశాల గురికాకుండా క్రీడా స్ఫూర్తిని చాటి పదిమందికి ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన కితాబిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో హాకీకరణం కార్యదర్శి దాసరి సుధీర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రవీణ్, హాకీ ఆంధ్ర ప్రతినిధి థామస్ పీటర్, ఎక్సైజ్ శాఖ మేనేజర్ విశ్వమోహన రెడ్డి, వినోద్ జోషి, క్రీడా సంఘ ప్రతినిధులు శ్రీనివాసులు, గంగాధర్ లతోపాటు సీనియర్ క్రీడాకారులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.





## మహేశ్ సరసన ఇండోనేషియా బ్యూటీ

మహేష్‌బాబు, ఎస్ఎస్.రాజమౌళి కాంబోలో 'ఎస్ఎస్ఎంబీ 29' సినిమా ప్రకటించినప్పటి భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా ఇంకా ప్రారంభం కాలేదు కానీ సినిమాపై రకరకాల వార్తలు పుట్టుకొస్తున్నాయి. సినిమా కథ నుంచి నటీనటుల వరకూ ఏదో ఒక వార్త సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. తాజాగా మరో వార్త నెట్టింట షికారు చేస్తోంది. ఈ చిత్రం హీరోయిన్ ఎవరనే అంశం ఇప్పుడు ట్రెండింగ్‌లో ఉంది. పాన్ వరల్డ్ స్థాయిలో ఈ సినిమాని తెరకెక్కించనున్న రాజమౌళి.. దానికి తగ్గట్లు విదేశీ నటులనూ ఎంపిక చేసుకునే ఆలోచనలో ఉన్నారని టాక్. ఈ మేరకు ఇండోనేషియా నటి చెల్సియా ఎలిజబెత్ ఇస్లాన్ ఇందులో హీరోయిన్‌గా నటించే అవకాశాలున్నాయనే వార్త వైరల్ అవుతోంది. చెల్సియా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో రాజమౌళిని ఫాలో అవుతుండడంతో ఆ వార్తలకు బలం చేకూరిన్లట్లైంది. ఇంతకుముందు బాలీవుడ్ హీరోయిన్ ఒకరు మహేశ్ సరసన నటించే ఛాన్స్ ఉందంటూ గాసిప్స్ వచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో ఎంత నిజం ఉందనేది తెలియాలంటే జక్కన్న నోరు విప్పాల్సిందే! ప్రస్తుతం ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. మార్చి చివర్లో లేదా ఏప్రిల్‌లో ఈ చిత్రం సెట్స్ మీదకెళ్లనుందని తెలుస్తోంది.

# విశ్వంభర కోసం రామోజీలో సెట్

మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'విశ్వంభర'. పాన్ ఇండియా స్థాయిలో వస్తున్న ఈ సినిమాకు బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష దాదాపు 18 ఏండ్ల తర్వాత చిరంజీవితో కలిసి ఇందులో నటిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఈ షూటింగ్ సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ సినిమాలోని ఓ స్పెషల్ యాక్షన్ సీక్వెన్స్ కోసం రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ సెట్‌ను వేస్తున్నట్లు సమాచారం. ఇక ఈ సెట్‌లో మెగాస్టార్‌తో పాటు విలన్స్‌పై భారీ యాక్షన్ సీన్స్ ను షూట్ చేయనున్నట్లు టాక్. అయితే ఈ సీక్వెన్స్‌లో చిరంజీవి గెటప్ చాలా థ్రిల్లింగ్‌గా ఉంటుందని యాక్షన్ విజువల్స్‌గా కూడా గూస్‌బంప్స్ తెప్పిస్తాయని తెలుస్తుంది. ఇక ఇదే గనుక నిజం అయితే మెగా ఫ్యాన్స్‌కు చాలా రోజుల తర్వాత ఫుల్ మీల్స్ అని చెప్పాలి. ఇక ఈ మూవీ సోషియో ఫాంటసీ బ్యాక్‌డ్రాప్‌లో ఈ మూవీ తెరకెక్కుతుండగా యువీ క్రియేషన్స్ సంస్థ సుమారు రూ. 200 కోట్లతో బ్జడెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తుంది. ఆస్కార్ అవార్డు గ్రహీత ఎం ఎం కీరవాణి సంగీతం అందిస్తుండగా ఈ చిత్రాన్ని 2025 సంక్రాంతి కానుకగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



## కర్లపూడి మేకలదిబ్బ గిరిజన కాలనీవాసులకు రోడ్డు మరమ్మతులు

- టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ నాయకులు తీగల.సురేష్ బాబు చొరవతో పనులు

**కోట, ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) :**



కర్లపూడి గ్రామంలో మేకల దిబ్బ గిరిజన కాలనీవాసులు సిద్దవరం గ్రామానికి వెళ్లే రోడ్డు మిచాంగ్ తుఫాను వల్ల తీవ్రంగా దెబ్బతినడం జరిగింది.అయితే ఇప్పటివరకు ఆ రోడ్డు మరమ్మతులు చేసిన పరిస్థితి లేదు. ఈమె పద్యంలో స్థానిక కర్లపూడి గ్రామానికి చెందిన కర్లపూడి రాంబాబు,భాస్కర్ లు స్పందించి కోట మండలంలోని టిడిపి రాష్ట్ర బీసీ సెల్ నాయకులు తీగల. సురేష్ బాబు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.తక్షణమే ఆయన స్పందించి రహదారి మరమ్మత్తుల పనులను చేపట్టాలని కొంత ఆర్థిక సాయం అందించడం జరిగింది.ఆ గ్రామానికి చెందిన కర్లపూడి. రాంబాబు,భాస్కర్ లు జేసిబి సాయంతో రోడ్డు మరమ్మతులను చేపట్టడం జరిగింది.దీంతో మేకలదిబ్బ గిరిజన కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.

## భూకబ్జాదారుల బారి నుండి మమ్మలని ఆదుకోండి


- సిద్దల రవి బాబు ఆవేదన



**తిరుపతి సిటీ, ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) :**

రేణిగుంట మండలం,కరకంబాడి గ్రామం లెక్క దాఖలా సర్వే నెంబర్ 153/1 లో 44 ఎకరాల 95 సెంట్ల భూమిని, కమ్యునిస్ట్ పార్టీ అని చెప్పుకుంటున్న కొందరు గుర్తు తెలియని భూ కబ్జా దారులు ఆక్రమించుకుని గుడిసెలు వేస్తున్నారని, కరకాంబాడి కి చెందిన రైతు శిద్దల.రవిబాబు అవేదన చెందారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..తత్సంబందిత భూమిపై తమకు అడంగల్, వన్ బి. ఫెయిర్ అడంగల్, తదితర రెవెన్యూ రికార్డులలో తమ కుటుంబ సభ్యుల పేర్లు నమోదు అయ్యి ఉన్నాయని స్పష్టం చేశారు. అయితే ఈ భూమిపై తమకు రెవెన్యూ వారికి రాష్ట్ర సర్వోన్నత న్యాయానములో వ్యాజ్యము నడుస్తోంది అని తెలిపారు. సదరు భూమి పూరా విస్తీర్ణము 44 ఏకరములు 95 సెంట్ల పై పరిమినెంట్ ఇంజక్షన్ ఆర్డరు తాము కలిగి ఉన్నామని అయితే గత వారం రోజుల నుంచి రేణిగుంట ప్రజా నాయకులు అని చెప్పుకుంటున్న కొందరు, బయటి ఊర్లకు చెందిన వందలాది మంది జనాలను పోగు చేసి, వారి దగ్గర నుంచి డబ్బులు వసూలు చేసి, తమ భూమిలో గుడిసెలు వేస్తున్నారని ఆరోపించారు.ఈ విషయంపై పై భూకబ్జా దారులపై చర్యలు తీసుకోవాల్సిందిగా తాము, పోలీసు వారికి ఫిర్యాదు చేసినామని, అదే విధంగా జిల్లా కలెక్టర్ వారికి కూడా ఫిర్యాదు చేశామని తెలిపారు.ఈ విషయంలో పోలీసు అధికారులు స్పందించి భాద్యులపైన చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా జిల్లా కలెక్టర్ వారు కూడా స్పందించి తమ భూమికి తగు రక్షణ చర్యలు తీసుకునేలా రెవెన్యూ యంత్రాంగాన్ని ఆదేశించాలని కోరారు.ల

## ఘనంగా సోక్రాటీస్ వార్షికోత్సవం




**తిరుపతి సిటీ, ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) :**

సోక్రటీస్ ఐకాన్ హై స్కూల్ 38వ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మహతి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమానికి ఆపస్మా అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రాజు, కార్యదర్శి రమణ ముఖ్య అతిధులుగా విచ్చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలన్నారు. పోటీ ప్రపంచంలో ఎదురయ్యే సవాలను అధిగమించేలా విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే తమను తాము మార్పు చేసుకోవాలన్నారు. క్రమశిక్షణతో, పట్టుదలతో ముందుకెళ్తూ చదువుల్లో ప్రతిభ చూపుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఆ పాఠశాల కరస్పాండెంట్ కె. ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ గత 38 సంవత్సరాలుగా పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తూ తల్లిదండ్రుల మన్నలను పొందామన్నారు. పిల్లలకు ఒత్తిడి లేని చదువులు అందిస్తూ, వారిలో మానసిక ఉల్లాసాన్ని కలిగించేందుకు క్రీడలు, సాంస్కృత కార్యక్రమాల్లో సైతం వారికి శిక్షణ అందిస్తున్నామన్నారు. తమను ఆదరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృత కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications**, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**